Published from Kadapa

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


లోపలి పేజీలో
శ్రీవారికి బంగారు కఠి, వరద హస్తాలు విరాళం

కడప KADAPA | సంపుటి:01 | సంచిక:169 | శనివారం | మే 17, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.01 | Issue No. 169 | Saturday | 17 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# చింతలపూడిగడ్డా... రేషన్ అడ్డా...

చెలరేగి పోతున్న సిండికేటుగాళ్ళు
లింగపాలెం మండలంలో జోరుగా పీడీఎస్ బియ్యం దందా
పట్టించుకోని సివిల్ రెవెన్యూ అధికారులు
చేతులెత్తేసిన ధర్మాజీగూడెం పోలీస్ యంత్రాంగం
సంబరాల ఇంటికే సమస్యలు పెట్టిన సిండికేట్ గాళ్ళు.
ఆ ముగ్గురు ఒక్కటయ్యారు..
అన్నమో రామచంద్రయ్య అని పేదలు అల మటిస్తుంటే..
దయలేకపోయే దత్తు కు...
అందరూ కలిసి అంబరానికి పంపారు రాంబాబును..
ధనాధన్ తంబీ దోపిడీకి అడ్డే లేకపోయే...
చింతలపూడి నియోజకవర్గంలో యథేచ్ఛగా కొనసాగుతున్న దందా...
లబ్ధిదా రుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు..
ఆ మూడుగురు సిండికేటు గాళ్లుగా ఏర్పడి..
ఎక్కువ ధరకు విక్రయిస్తుంటే...
ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ పట్టుబడుతున్నా...
నిద్రాణం లో నిఘా వ్యవస్థ లుంటుంటే .
మాకెందుకులేనని మౌనంగా విజిలెన్స్ ఉంటుంటే...
మా సంచులు నిండాయని సీవిల్ సప్లై అధికారులు స్పందించ కుండా ఉంటుంటే...
చోద్యం చూస్తూ చలించని స్థితికి చట్టాలు చేరుకుంటుంటే..
ఇదేనా చివరికి మిగిలేదని పేదవాడు చింతిస్తుంటే...
ఇక చిన్నబోదా ఈ చీకటి లోకం

(రామమోహన్ రెడ్డి)

"ఈ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం? నర జాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం! అనేది ఏ సందర్భంలో శ్రీ శ్రీ గారు అన్నారో చెప్పగలరా?"అంటే ఆ సందర్భం లేదని చెప్పడానికి అనువైన పరిస్థితి ఏర్పడింది ఈ ప్రజాస్వామ్య పాలనలో... ఒకనాడు పరాయి వాడు దోచుకుని తిని బానిస బ్రతుకులు చేస్తే నేడు పరాయి వాడి బదులు మనవారే దోచుకుని దాచుకుని తినడానికి అడ్డాదరులు ఎన్ని ఉన్నాయో అన్నిటిని వెతికి మరి చూసుకుంటున్నాడు.అయినా అప్పుడు ఇప్పుడు సగటు పేదవాడు బానిసలుగా లాగే బ్రతుకు బ్రతకడం తప్పడం లేదు.ప్రజాస్వామ్యం, ప్రజలపాలన అని పేరుకే చెప్పుకోవడానికే తప్ప పేద ప్రజల జీవన ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం లో ఏ ప్రభుత్వం కూడా పెద్దగా ఆలోచన చేయదన్నది అక్షర సత్యం గా నిలుస్తుంది.పెరిగిన స్వార్థం కుటిల బుద్ధి అక్రమ సంపాదన కోసం అర్రులు చాచుతున్న వారు అడ్డగోలు వ్యవహారం కి ఏ మాత్రం దడవ కుండా ఉన్నారు.ఒక మనిషి ప్రజాసేవ కోసం పోటీ చేసి ఓటమి చెందిన తరువాత పేదల బియ్యం రవాణా సిండికేట్ లో దూరి ఆ సమస్యల్లో చిక్కుకుని పొరుగు రాష్ట్రంలో ని పోలీసుల చేతిలో పరువు పోగొట్టుకుని తన ఇంటి, ఒంటిలో ఉన్న సంబరాన్ని చూడలేక ఆవేదనతో అలసి పోయి ఆ రాష్ట్రంలో జరిగిన అతి దారుణ సంఘటన ను జీర్ణించుకోలేక బరువెక్కిన గుండెతో దిగులు చెంది డివికెక్కాడు.



ఈ దిక్కుమాలిన వ్యవహారం లోకి దింపిన రామచంద్రుడు, కాస్తంత దయలేని దత్తు,ఎదయున దనాధన్ చేస్తా అన్న తంబీ ల తల తిక్క పనుల్లో భాగమై తానే చితికి చేరిపోయాడు. ఇప్పుడు ఆ సంబరాలు కరువయ్యాయని ఆ కుటుంబం అల్లాడి పోతుంటే హాయిగా పేదల బియ్యాన్ని ప్రక్కదారి పట్టుస్తూ పబ్బం గడుపుకుంటుంటే ఈ ప్రభుత్వం వారిని ఏమి పీక లేక పోతుందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి.ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ పరిధిలో లింగపాలెం మండలం అడ్డాగా చేసుకుని అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిలువ చేస్తూ ఆపై వాటిని చాట్రాయి మీదగా విస్సన్నపేట తరలించి అక్కడ నుండి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ కోట్లు గడిస్తున్నారు రేషన్ సిండికేట్ గాళ్ళు.గ్రామాల్లో కిలో రూ.10 కొనుగోలు చేసి,అధిక ధరకు అమ్ముతునా చోద్యం చూస్తున్నారు సంబంధిత అధికారులు.

మిగతా 2లో

# ధర తగ్గకూడదు... కొనుగోళ్లు ఆగకూడదు...

రైతుల వద్ద మిగిలిన పొగాకును కంపెనీలు కొనాల్సిందే
క్వింటాల్‌కు రూ.12,500 ధర చెల్లించాలి
ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఉపేక్షించం, చర్యలకు వెనకాడం
ఇకపై రైతులతో బైబ్యాక్ పాలసీ ఒప్పందం చేసుకోవాలి
అధికారులు, ట్రేడర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
కిలోకు రూ.500 ధర తగ్గకుండా కోకో గింజల కొనుగోళ్లు
కోకో కొనుగోళ్లకు త్వరలో ఆయిల్‌పామ్ తరహా విధానం
తక్కువ ధరతో నష్టపోయిన మిర్చి రైతుల జాబితా రూపొందించండి
సన్నరకాలు పండించేలా వరి రైతుల్ని ప్రోత్సహించండి

వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సమీక్షలో స్పష్టం చేసిన సీఎం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో పొగాకు పండించిన రైతులు ఎట్టిపరిస్థితుల్లో నష్టపోకూడదని... పొగాకు రేటు తగ్గకుండా వెంటనే గిట్టుబాటు ధరకు ట్రేడర్లు కొనుగోలు చేసేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోళ్లను ఆపకూడదని, రైతుల దగ్గర ప్రస్తుతం ఉన్న పంట కొనుగోళ్లను వెంటనే జరపాలని స్పష్టం చేశారు. తాను రైతులు, పరిశ్రమలు-సంస్థల యజమానులు ఇద్దరితోనూ స్నేహపూర్వకంగా ఉంటానని, అలా అని రైతులకు అన్యాయం జరిగితే మాత్రం సహించేది లేదని చెప్పారు. ఈ విషయాన్ని ట్రేడర్లు దృష్టిలో పెట్టుకోవాలని, ప్రస్తుతం తలెత్తిన సంక్షోభాన్ని నివారించకుంటే ఉపేక్షించేది లేదని.. చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడనని ముఖ్యమంత్రి కొనుగోలుదారులను హెచ్చరించారు. ఉండవల్లి నివాసంలో శుక్రవారం ముఖ్యమంత్రి పొగాకు, కోకో, మిర్చి, ధాన్యం కొనుగోళ్లు-గిట్టుబాటు ధరలపై

మిగతా 2లో



# రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే

మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్
రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాల నిర్వహణ
నెలరోజుల పాటు యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్
జూన్ 21 విశాఖలో ప్రధాని పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమ నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

విశాఖపట్నంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే ను రికార్డు సృష్టించేలా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా డే కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈసారి విశాఖలో పాల్గొంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రధాని స్వయంగా ప్రకటించారు.

మిగతా 2లో



# కృష్ణలంక లో కోటా బియ్యం కొట్టేసేదెవరు...?

*దర్జాగా దుర్గాప్రసద్ దండుకొంటుంటే...
*సంచులతో సైలెంట్ సుబ్బారావు తరలిస్తున్నారా...
*నడిరేయిలో నాని చేస్తున్న రైస్ దోపిడీ ఎలా...
*గన్నీ బ్యాగులనే మాయం చేస్తున్న గురుమూర్తి మాటేమిటి...
*గుట్టుచప్పుడు కాకుండా గోడౌన్ కు తరలిస్తున్న గురుమూర్తి సంగతేంటీ...
*ఈ వీధి వ్యాపారుల బియ్యం కొనుగోలు చేసేదేవరు...
*సిండికేట్ కోసం సెల్ ఫోన్ బెదిరింపులు చేసేదెవరు...
*సిండికేట్ అవ్వకపోతే ఏం చేస్తారు... ఏం చేయబోతున్నారు...
*ఈ సిండికేట్ వెనుక ఉన్న రైస్ డాన్ ఎవరూ...
*తెలంగాణా లో తన్నులు తప్పించుకుని ఆంధ్రాలో అన్యాయం చేస్తున్నదెవరు....
*పొంగులేటి దెబ్బకు అబ్బా అని అన్నదెవరు...

పూర్తి వివరాలు రేపటి సంచిక లో...

# కూటమి ప్రభుత్వ అసమర్థ విధానాలతో టీచర్లలో అలజడి



- సబ్జెక్ట్ టీచర్ల విధానంకు మంగళం పాడుతున్న కూటమి సర్కార్
- అశాస్త్రీయ రేషియోతో 10వేల ఎస్ఏ పోస్ట్‌లను సర్‌ప్లస్‌గా చూపుతున్నారు
- మరోవైపు డీఎస్సీ ద్వారా కొత్త పోస్ట్‌లను భర్తీ చేస్తామంటున్నారు
- విద్యారంగంలో గందరగోళం సృష్టిస్తున్నారు
- వైయస్ జగన్ హయాంలో తెచ్చిన సంస్కరణలను కక్షతో నిర్వీర్యం చేస్తున్నారు: మండిపడ్డ వైయస్ఆర్‌సీపీ ఆర్‌టీఐ విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి

# కుట్రతోనే లిక్కర్ స్కామ్ అంటూ అక్రమ కేసు

వైయస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం
రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు
ఆ ప్రక్రియలో అంతులేని దారుణ వేధింపులు
ఇది ఇంకా కొనసాగితే ఏ మాత్రం సహించబోము
ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతాం: బొత్స సత్యనారాయణ



చిన్నారి సుంకర నవనీని అభినందించిన మంత్రి నారా లోకేష్




లోపలి పేజీలో

## అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించిన విశాఖ దక్షిణ కార్పొరేటర్ డా. కందుల నాగరాజు



ప్రజా భూమి విశాఖపట్నం

జనసేన పార్టీ విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ కార్పొరేటర్ డా. కందుల నాగరాజు 32వ వార్డులోని పూతి వారి మాన్యంలో ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని ఈరోజు సందర్శించారు. గ్రామ పెద్దలు, స్థానిక నాయకుల ఆహ్వానానికి మేరకు ఆలయానికి విచ్చేసిన ఆయన, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామస్థులు దేవాలయ అభివృద్ధికి సంబంధించిన వివిధ అభ్యర్థనలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటిపై సానుకూలంగా స్పందించిన డా. నాగరాజు గారు, ఆలయ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయం అభివృద్ధి పనుల్లో తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

## మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ దీపం పథకం 2 నీ ప్రారంభించిన ఎమ్మెల్యే గణబాబు



ప్రజాభూమి విశాఖపట్నం

90 వార్డ్ ఏపీ ఎస్ సి బి కాలనీ , ఎన్ఏడి కొత్త రోడ్ సంజయ్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ ఏజెన్సీ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ శ్రీ గణబాబుముఖ్య అతిథిగా ప్రజా వేదిక సూపర్ సిక్స్.లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ దీపం పథకం 2 కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నజోనల్ కమిషనర్ హేమవతి 90 వార్డ్ టీడీపీ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ , సివిల్ సప్లయర్స్ ఆర్.ఐ లక్ష్మీ మరియు 90 వార్డ్ ప్రెసిడెంట్ లియలమంచిలి ప్రసాద్ , నరవ పైడిరాజు శరగడం అరుణ్ కామేశ్వరి , శ్రీనివాసరావు మొదలగున్నటీడీపీ , జనసేన , బిజెపి నాయకులు , మహిళ నాయకులు , కార్యకర్తలు , అధిక సంఖ్యలో మహిళలు పాల్గున్నారు.

## వాలంటరీ మెడికల్ ఖర్చులకు వాసుపల్లి చేయూత



ప్రజా భూమి విశాఖపట్నం

కూటమి ప్రభుత్వంలో రోడ్డునపడ్డ వాలంటరీల జీవితాలు - మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వైసిపి ప్రభుత్వంలో ఆనందంగా ఉన్న వాలంటరీ వ్యవస్థ రోడ్డున పడేలా కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. గతంలో వాలంటరీగా పని చేసిన ఇంటి పెద్దదిక్కు అంగటి శ్రీనివాసరావు ను తీవ్ర అనారోగ్య పరిస్థితి తెలుసుకుని 27వ వార్డు వైసిపి నేతలతో కలిసి వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. !తక్షణమే సొంత నిధులు రూ.10,000 నగదును అందజేసి భరోసా కల్పించారు. 27వ వార్డు దొండపర్తి నెహ్రూ బజార్ 143 సచివాలయంలో అంగటి శ్రీనివాసరావు, ఆయన భార్య అంగటి పార్వతి దంపతులిద్దరూ వాలంటరీ ఉద్యోగాలు చేస్తూ కుటుంబం పోషించేవారు. కూటమి ప్రభుత్వం తొలగించడంతో ఉపాధి కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి మరొక చేదు వార్త వారి కుటుంబాన్ని దిక్కుతోచని స్థితిలో నెట్టి వేసింది. కాళ్ల నొప్పులతో ఆసుపత్రికి వెళ్ళగా హిమోక్లీలియా అంతు చెక్కిన వ్యాధి సోకిగా ఫ్యాక్టరీ ఇంజక్షన్ జీవితాంతం ఉపయోగించాలని డాక్టర్లు సూచించారు. ఇద్దరు చిన్నారులతో కుటుంబ పోషణ ఇబ్బంది పడుతూ దిక్కుతోచని పరిస్థితుల్లో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అండగా నిలిచారు. ఆర్థిక సాయంతో పాటు మెడికల్ కు అవసరమైన సపోర్ట్ అందిస్తానని వారికి ధైర్యం కల్పించారు. . ఈ కార్యక్రమంలోజిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్,27వ వార్డ్ మాజీ డైరెక్టర్ వైస్సార్సీపీ విశాఖ జిల్లా సెక్రటరీ పద్మనాభం అమ్మాజీ, 27వ వార్డ్ ప్రెసిడెంట్ నీలపు సర్వేశ్వర రెడ్డి, సౌత్ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్,మధు రెడ్డి,పిల్లి అజయ్ రెడ్డి,వి టీ కృష్ణ కుమార్,అంగతి కుమార్ ,సాగర్, మౌలేష్, గంగాధర్,రామరాజు,రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉభయగోదావరి జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశంలో పాల్గొన్నముద్రగడ గిరిబాబు






ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ డి కన్వర్షన్ ఫంక్షన్ హాల్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల సమీక్ష సమావేశం నిర్వహించారు.కాకినాడ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉభయగోదావరి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను మాజీ మంత్రి వైసిపి పొలిటికల్ కమిటీ మెంబర్ ముద్రగడ పద్మనాభం ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఏలేశ్వరంలో రాష్టస్థాయిలో స్వర్గీయ వరుపుల రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ కాలేజీ గ్రౌండ్ నందు స్వర్గీయ వరుపుల రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 18వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా చేతుల మీదుగా ప్రారంభించబడుతుందని ఆర్గనైజింగ్ కమిటీ శుక్రవారం వెల్లడించింది. ఈ రాష్ట్ర స్థాయి లో జరిగే ఈ క్రికెట్ టోర్నమెంట్ కి సుమారు 100 టీముల వరకు వస్తాయని అంచనా వారు వేస్తున్నమన్నారు . ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రాజన్న అభిమానులకు క్రికెట్ అభిమానులకు ఆహ్వానం పలుకుతున్నాం. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ప్రతీ ఒక్కరిని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేయువారు గ్రౌండ్ టీం వరుపుల రాజన్న అభిమానులు కలిపి నిర్వహిస్తున్నామని వారు ఆ ప్రకటనలో వెల్లడించారు.

## బిజెపి నేతృత్వంలో ఆపరేషన్ సింధూర విజయోత్సవం లో భాగంగా త్రి రంగ్ యాత్ర...



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

శుక్రవారం సాయంత్రం 5 గంటలకు కాకినాడ టుటౌన్ సెంటర్ నుండి సింధూర విజయోత్సవానికి మద్దతుగా భారతదేశం అంతటా దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ యుద్ధ నీతికి, త్రివిధ దళాల సైనికుల ధైర్య,సాహసాలకు తిరంగ్ యాత్ర జరపాలని బీజేపీ జాతీయ పార్టీ ఆదేశాలతో రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిగారు,కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సారధ్యం లో శుక్రవారం కాకినాడ టుటౌన్ సెంటర్ నుండి సింధూర విజయోత్సవానికి మద్దతు తెలుపుతున్న కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి మట్టా మంగ రాజు , కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు, ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ నాయకులు పైలా సుభాష్ చంద్రబోస్, ఏలేశ్వరం మండల అధ్యక్షులు పైలా అయ్యప్ప , ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్, రౌతులపూడి మండల అధ్యక్షులు లౌడ్ శ్రీను , ప్రతిపాడు మండల అధ్యక్షులు ఊట వీరబాబు, ఏలేశ్వరం మండల బీజేపీ ఎస్సీ సెల్ నాయకులు థామస్ మరియు భారతీయ జనతా పార్టీ మరియు ఎన్ డి ఏ కూటమి శ్రేణులు , నాయకులు పాల్గొనియున్నారు.

## పర్యావరణ సమతుల్యత పాటిస్తూనే పారిశ్రామికాభివృద్ధి

**సస్టైనబిలిటీ సమ్మిట్ - 2025 సదస్సులో ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్వి**

**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి అద్వితీయ చోదక శక్తి : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్వి**




ప్రజా భూమి విశాఖపట్నం

విశాఖపట్టణం, మే 16 : పర్యావరణ పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూనే పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని, ఆ దిశగా అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని, పర్యావరణ సమతుల్యత పాటిస్తున్నామని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సీఐఐ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విశాఖపట్టణం నోవాటెల్ హోటల్లో శుక్రవారం జరిగిన సస్టైనబిలిటీ సమ్మిట్ - 2025లో ముఖ్య అతిథిగా భాగస్వామ్యమయ్యారు. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దేశాల మేరకు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర సాధనలో కీలకంగా వ్యవహరిస్తున్నామని, దానికి అనుగుణంగా ప్రతి మూడో శనివారం పరిసరాల పరిశుభ్రతను చేపడుతున్నామని వివరించారు. సోలార్, పంప్డ్ ఎనర్జీ, బయో ఇంధన వనరులతో కూడిన 20 గిగా వాట్ల విద్యుత్ ఇంధన వనరుల ఉత్పత్తికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, ప్రత్యేక ప్రాజెక్టుల రూపకల్పనలో కార్యసాధనలోకి పేర్కొన్నారు. సర్క్యులర్ ఎకానమీ, సస్టైనబిలిటీ డెవలప్మెంట్, పర్యావరణ హిత తదితర ఉద్దేశాలకు ప్రాధాన్యత ఇస్తూ స్వర్ణాంధ్ర ఏ 2047 సాధనకు అవిరళ కృషి చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఉద్ఘాటించారు.

**విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి చోదక శక్తి : జిల్లా కలెక్టర్**

విశాఖపట్టణం ఎన్నో విశిష్టతలు కలిగి ఉన్న నగరమని, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఇదొక చోదక శక్తి అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అభివర్ణించారు. రాష్ట్రంలోనే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థలో, జీడీపీ రేషియోలో కూడా విశాఖపట్టణం కీలకపాత్ర



పోషిస్తోందని పేర్కొన్నారు. సువిశాలమైన తీరం, ఉత్పాదకత కలిగిన మావన వనరులు ఉన్నాయని గుర్తు చేశారు. పారిశ్రామిక అభివృద్ధికి, పాలసీలకు అనుగుణంగా జిల్లాలో చర్యలు చేపడుతున్నామని చెప్పారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నీటి సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, ధాన్ ఫౌండేషన్ సహాయంతో ఇప్పటికే పలు పనులు చేశామని గుర్తు చేశారు. తీర ప్రాంత రక్షణకు, అర్బన్ ఫ్లడ్ మేనేజ్మెంటుకు తగిన చర్యలు చేపడుతున్నామని, సర్ణాంధ్ర ఏ 2047 సాధనలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పలు చర్యలు చేపడుతున్నామని, ప్రతి మూడో శనివారం ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, పారిశ్రామిక ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు.కార్యక్రమంలో సీఐఐ ప్రతినిధులు గన్నమనేని మురళీ కృష్ణ, ఎస్. నరేంద్ర కుమార్, డా. పి. రాంబాబు, థాకూర్ ఎస్. పెర్వానీ, నారాయణరాజు తదిరులు పాల్గొన్నారు

## త్రివిధ దళాల సైనికులకు యావత్ దేశమంతా మద్దతుగా నిలిచింది : ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.

బ్రహ్మోస్ అస్త్రంతో ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తోన్న పాక్ వెన్నులో వణుకు పుట్టించిన త్రివిధ దళాల సైనికులకు యావత్ దేశమంతా మద్దతుగా నిలిచిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దేశ ప్రజల భద్రతే లక్ష్యంగా ప్రతిదాడికి పూనుకున్న సైనిక శక్తికి, వ్యూహాత్మకంగా వ్యవహరించిన దేశ ప్రధాని నరేంద్ర మోదీకి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా భారత త్రివిధ దళాలకు మద్దతుగా ఏలూరులో శుక్రవారం భారీగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఏలూరు ఎమ్మెల్యేతో పాటూ ఆర్టీసి విజయవాడ జోన్ - 2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, బీజేపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, మాజీ ఎమ్మెల్యే, బీజేపి నాయకులు అంబికా కృష్ణ, జనసేన రాష్ట్ర నాయకురాలు ఘంటసాల వెంకట లక్ష్మి పాల్గొన్నారు. జాతీయ జెండాలు పట్టుకుని చిన్నా, పెద్దా పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతిదాడిగా మన దేశ సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత త్రివిధ దళాలకు మద్దతుగా శుక్రవారం సాయంత్రం ఏలూరులో భారీగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక రామకోటి ప్రాంగణం నుండి ప్రారంభమైన ర్యాలీ వివిధ ప్రాంతాల మీదుగా కొనసాగి పాతబస్టాండ్ సెంటర్‌కు చేరుకుంది. అక్కడ మానవహారం నిర్వహించి, జాతీయ సమైక్యత, సమగ్రత చాటేలా నినాదాలు చేశారు. పలువురు చిన్నారులు ప్రత్యేక దుస్తుల్లో ఈ ర్యాలీకి అగ్రభాగంలో నిలిచి అందర్నీ ఆకట్టుకున్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటితో పాటూ ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, యువత, విద్యార్థులు, కూటమి



నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో జాతీయ జెండాలను చేతబూని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అనునిత్యం శాంతిని కోరే భారత్,పాక్ ఉగ్రస్థావరాల మీద జరిపిన సైనిక దాడిని యావత్ దేశం వేనోళ్ళ కొనియాడిందని చెప్పారు. ఆపరేషన్ సింధూర్‌తో బ్రహ్మోస్ అస్త్రాలతో 9 పాక్ ఉగ్రస్థావరాలను మట్టుబెట్టడంతో భారత పౌరులంతా ఎంతో సంతోషించారన్నారు. ఈ విజయానికి గుర్తుగా దేశ ప్రజల పక్షాన పోరాడిన సైనికులకు, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపేందుకు తిరంగా యాత్ర చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఏపిఎస్ ఆర్టీసి విజయవాడ జోన్ - 2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ఉగ్రదాడిని యావత్ దేశం సమర్థిస్తోందన్నారు. బీజేపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌తో పాక్ ముష్కరమూకల స్థావరాలను ధ్వంసం చేసిన సైన్యాన్ని ప్రజలంతా ముక్తకంఠంతో కొనియాడుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపి నాయకులు అంబికా కృష్ణ మాట్లాడుతూ భారతదేశ ఆయుధ సంపత్తి బలాన్ని ఆపరేషన్ సింధూర్‌తో నిరూపించిన సైన్యానికి, ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కు కృతజ్ఞతలు తెలిపిన నియోజకవర్గ విద్యా శాఖ అధికారులు.

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు నియోజకవర్గం లో పాఠశాలల నియమ నిబంధనలను అనుసరించి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పాఠశాలల నిర్వహణ కమిటీ సభ్యుల సహకారంతో ఎనిమిది యుపి స్కూల్స్ ను ఈ విద్యా సంవత్సరంలో ( 2025- 26 ) హై స్కూల్స్ గా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని విద్యాశాఖ అధికారులు శుక్రవారం ఎమ్మెల్యే కి తెలిపారు. ఈ నియోజకవర్గంలో 60 పాఠశాలలను మోడల్ ప్రైమరీ పాఠశాలలుగా మార్చి, ప్రతి తరగతి గదికి ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు చేపట్టడం జరిగిందని వారు ఎమ్మెల్యేకు వివరించారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి గ్రామంలో శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ని నియోజవర్గ నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులు అందరూ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలు తరగతుల పునర్నిర్మాణంలో ఎమ్మెల్యే అందించిన సహాయ సహకారాలకు కృతజ్ఞతగా ఈ విద్యా సంవత్సరం కొనసాగడంలో కూడా సహకారం అందించాలని ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంఈఓ లు మరియు విద్యాశాఖ సిబ్బంది ఉన్నారు

## గోకవరంలో తిరంగా ర్యాలీ

**పాకిస్తాన్ వెనక్కి తగ్గితే మిగులుతుంది.. అలా కాదని ముందుగా వస్తే పూర్తిగా పతనమవుతుంది...దాయాది దేశాన్ని హెచ్చరించిన జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ...**

ప్రజా భూమి జగ్గంపేట/ గోకవరం



ఆపరేషన్ సింధూర్ విజయోత్సవంలో భాగంగా గోకవరంలో తిరంగి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ 450 అడుగుల భారీ జాతీయ జెండాతో ప్రధాన రహదారి మీదుగా తిరంగా ర్యాలీ సాగింది.భారత్ మాతకు జై.. అంటూ దేశభక్తిని చాటుతూ నినాదాలతో మారుమోగింది.రాజకీయ జెండాలు ప్రమేయం లేకుండా భారీగా జాతీయ జెండాలు చేతపట్టి స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదగా దేవిచకు వద్దకు భారీగా సాగిన తిరంగా ర్యాలీ.దేవి చౌక్ వద్ద అమర సైనికుడు మురళి నాయక్ కు ఘనంగా నివాళులర్పించి, మాజీ సైనికులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే నెహ్రూ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రక్షణ రంగంలో ప్రపంచంలోనే నాలుగో స్థానంలో ఉన్నామని, పాకిస్తాన్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రవర్తించకపోతే పూర్తిగా అంతమవుతుందని హెచ్చరించిన ఎమ్మెల్యే నెహ్రూ.ప్రధానమంత్రి మోడీ వ్యూహరచనలతో ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు గట్టిగా బుద్ధి చెప్పగలిగామన్నారు.దీనితో ప్రపంచ దేశాలలోని భారత్ ఖ్యాతి మరింత పెరిగిందన్నారు .అగ్రరాజ్యం అధ్యక్షుడు ట్రంప్ విధించిన సెస్ తగ్గించడమే అందుకు నిదర్శనమన్నారు..ఈ కార్యక్రమంలో నియోజవర్గంలోని కూటమి నాయకులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## కొంతంగి విద్యార్థికి పాలీసెట్ లో రాష్ట్ర మొదటి ర్యాంకు...

### ఫోన్లో అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజాభూమి శంఖవరం



శంఖవరం మండలం కొంతంగి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు బద్ది లోవరాజు కుమారుడు శశి వెంకట్ ఇటీవల జరిగిన పదో తరగతి సీ బీ ఎస్సీ పరీక్షల్లో 484/500 మార్కులు, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ( ఏపీఆర్జేసీ సెట్) లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకు, పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్టులో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందుకు గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా శశి వెంకట్ ను అభినందించారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే సత్య ప్రభ శశి వెంకట్ కి ఫోన్ చేసి ఫోన్లో అభినందనలు తెలిపారు..నీ ర్యాంకులతో నియోజవర్గంలో యువకులకు స్ఫూర్తినింపావని , బస్సు సౌకర్యం కూడా లేని గ్రామం నుండి విద్యాభ్యాసం కొనసాగించి, రాష్ట్రస్థాయిలో ర్యాంకుల సాధించడం అద్భుతమైన విషయమని అన్నారు.ఇదే స్ఫూర్తితో ఉన్నత స్థాయి విద్యాభ్యాసం కొనసాగించాలని, జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని , భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని కోరుకుంటున్నాను అని శశి వెంకట తో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు.

**రాచపల్లిలో యాదవుల సంఘం ఆధ్వర్యంలో ఉన్న భూమిని ఆక్రమించే ప్రయత్నంలో**

## తమ భూమిని తమకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యాదవ సంఘ సభ్యుల ఆందోళన

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం రాచపల్లిలో యాదవ సంఘంఅద్వర్యంలో శుక్రవారం ఆందోళన చేశారు. పూర్వం నుంచి తమ ఆధీనంలో ఉన్న స్థలాన్ని వేరేవర్గీయులు ఆక్రమణలు చేపడుతున్నారని వారికి సందర్భంగా అడ్డగించారు. రాచపల్లి గ్రామంలో సర్వే నంబర్ 157/2 లో సూమారు0.60 సెంట్లు స్థలం యాదవులకు కేటాయింపు జరిపి చాలా కాలంగా వారీ ఆదీనం లో ఆ భూమి ఉంది. అయితే ఇటీవల కాలంలో ఓ వ్యక్తి పూర్వం ఈ భూమి మాదే నంటు పలు ఇబ్బందులు గురిచేస్తున్నారు. పూర్వం నుంచి యాదవ సంఘం చెందిన స్థలం గా 2024 స.లో కొంతమంది రాజకీయ పెద్దలు డాక్యుమెంట్లు పుట్టించిఈ స్టల ఆక్రమణ చేయడానికి పూనుకున్నారని వారు ఆరోపించారు. అయితే గ్రామ పెద్ద ఎంపీటీసీబుద్దరాజు చంటిరాజు యాదవులకు మద్దతుగా నిలబడ్డారు.ఈ స్థలంలో యాదవ కమ్యూనిటీ భవనం నిర్మాణంచేపట్టే యోచనలో గ్రామంలోయాదవు లంతా ఐక్యమత్యంతో పోరాటం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ప్రధాన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**టి.నర్సాపురం మండలం రామమ్మగూడెం గ్రామం సందర్శించిన ఎమ్మెల్యే చిర్రి.**



ప్రజాభూమి, జీలుగుమిల్లి

ప్రధాన రోడ్లన్నీ త్వరితగతిని పూర్తి చేయాలని పోలవరం ఎమ్మెల్యే బాల రాజు అన్నారు.ఏలూరు జిల్లా టి.నర్సా పురం మండలం లోని ఎపిగుంట పంచాయతీ గిరిజన గ్రామం రామమ్మ గూడెం గ్రామాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందర్శించారు.నేరుగా ప్రధాన రహదారి నుండి రామమ్మగూడెం గ్రామానికి ఎమ్మెల్యే గ్రామస్థులతో కాలిబాటన వెళ్లారు.రోడ్లు అలాగే గృహాలు,మంచినీటి సమస్యలపై గ్రామస్థులు చెప్పిన ఫిర్యాదుల మేరకు పరిశీలించారు. అమాంతరం గ్రామా సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి త్వరితగతిన నివేదిక అందజేయాలని కోరారు. ప్రధాన రహదారి నుండి గ్రామనికి రోడ్డు వేయమని నేరుగా టెండర్లను పిలిచి రోడ్డు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి అక్కడ గిరిజనులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.అలాగే అంగన్వాడీ మరియు ప్రైమరీ స్కూల్ కూడా ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. నేరుగా గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలి

**రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.**



ప్రజాభూమి,బుట్టాయగూడెం.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కృషి చేయాలని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బూసరాజుపల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్రమంత్రి లోకేష్ ఆదేశాల మేరకు గ్రీవెన్స్ ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ గ్రీవెన్స్ కు పలువురు ప్రజలు హాజరై రోడ్లు, మంచినీరు, కాలనీల్లో మౌలిక సదుపాయాలు, బుట్టాయిగూడెంలో హిందూ స్మశాన వాటిక, తదితర అంశాలపై వినతులు అందించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజాపాలన దిశగా కొనసాగుతుందని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని చెప్పారు. తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకు వెళ్తానని అన్నారు. నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పనిచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి, మొగపర్తి సోంబాబు, పారేపల్లి నరేష్, ములిశెట్టి నాగు, శీలం వెంకటేశ్వరావు, ఉండవల్లి సోమసుందరం, పాల్గొన్నారు

# 19వ తేదీన కొయ్యలగూడెంలో మినీ మహానాడు



ప్రజాభూమి,బుట్టాయగూడెం.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మినీ మహానాడు ను ఈనెల 19వ తేదీన కొయ్యలగూడెంలో నిర్వహించనున్నట్లు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని బుసరాజాపల్లి నియోజకవర్గం కార్యాలయంలో శుక్రవారం మినీ మహానాడు సన్నాహక సమావేశం నిర్వహించారు. మినీ మహానాడు నిర్వహణపై నియోజవర్గంలో నాయకులతో చర్చించారు. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, టిడిపి మండల అధ్యక్షులతో చర్చించిన అనంతరం మినీ మహానాడును కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం టౌన్ లో ఈనెల 19వ తేదీ,సాయంత్రం మూడు గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు బొరగం తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి, మొగపర్తి సోంబాబు, పారేపల్లి నరేష్, ములిశెట్టి నాగు, శీలం వెంకటేశ్వరావు, ఉండవల్లి సోమసుందరం, తదితరులు పాల్గొన్నారు

# గిరిజన ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలి



ప్రజాభూమి,బుట్టాయగూడెం

రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని, గిరిజన సలహా మండలిని ఏర్పాటు చేయాలని, మెగా డీఎస్సీలో గిరిజన ప్రాంత ఉద్యోగాలను మినహాయించి ఐటీడీఏ పరిధిలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, స్థానిక గిరిజనులకే నూటికి నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు బుట్టాయిగూడెం ఎమ్మార్వో కార్యాలయం ముందు రెండవ రోజు శుక్రవారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. రెండవ రోజు రిలే నిరాహార దీక్షలలో ఏలూరు జిల్లా ఏజేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ తెల్లం రవి ప్రసాద్, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు రవ్వ బసవరాజు, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు బన్నే వినోద్ కుమార్, కుంజా వెంకన్న బాబు, మడకం రమేష్, బుద్ధుల నాగేంద్ర, కనితి శ్రీకాంత్, మడకం దుర్గారావు, ఎస్. నాగేశ్వరరావు, గంగరాజు,పట్ల రమేష్ రెడ్డి,తెల్లం లక్ష్మణ్, సర్పంచ్ కుంజ వెంకటేశ్వరరావు, తదితరులు కూర్చున్నారు. వివిధ ఆదివాసి సంఘాల నేతలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు నిరాహార దీక్షలు చేస్తున్న వారికి సంఘీభావం తెలిపారు.

# 19వ తేదీన కొయ్యలగూడెంలో తిరంగ్ యాత్ర.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.


పోలవరం నియోజకవర్గంలోకూటమి ప్రభుత్వం నేతృత్వం లో తిరంగ యాత్ర నిర్వహించాలని కూటమి పార్టీల నేతలు సన్నాహాలు ప్రారంభించారు. దీనిలో భాగంగా మండలంలోని సింగన్నపల్లి తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కూటమి పార్టీల నేతలు సన్నాహక సమావేశం నిర్వహించారు. కూటమి పార్టీల నాయకులు సమక్షంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు కొయ్యలగూడెంలో తిరంగ్ యాత్ర నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్, తదితర నాయకులు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి, మొగపర్తి సోంబాబు, పారేపల్లి నరేష్, ములిశెట్టి నాగు, శీలం వెంకటేశ్వరావు, ఉండవల్లి సోమసుందరం,నాయుడు రామకృష్ణ గౌడ్, పాల్గొన్నారు



# నాలుగు ఆర్ఓబీల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి

**ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు శుభవార్త చెప్పిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు



ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నాలుగు చోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్ఓబి) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లా వాసులకు శుభవార్త చెప్పారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ విషయాన్ని వెల్లడించారు. రైల్వే కి సంబంధించిన సమస్యలపై ఢిల్లీలో నిరంతరం తాను పర్యవేక్షిస్తున్నానని, ఫలితంగా మొదటి విడతగా నాలుగు ఆర్ఓబిల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందని ఎంపీ తెలిపారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల, కొల్లేరు పర్యాటక కేంద్రానికి రాకపోకలు సాగించడానికి వీలుగా, జాతీయ రహదారిపై వాహనాల రద్దీని నియంత్రించడానికి వీలుగా భీమడోలు వద్ద, అప్ల్యాండ్ నుండి డెల్టాకు రాకపోకల అవకాశం కల్పించడానికి స్థానిక ప్రజల కోరిక మేరకు కైకరం వద్ద, అప్ల్యాండ్ నుండి జి.కొత్తపల్లి మీదుగా నరసాపురం సముద్ర తీరానికి అనుసంధానించే చేబ్రోలు వద్ద, నల్లజెర్ల నుండి జాతీయ రహదారికి లింక్ రోడ్లను కలుపుతూ హార్టికల్చర్ విశ్వవిద్యాలయానికి వెళ్లే మార్గంలో ఉంగుటూరు వద్ద ఒకటి చొప్పున మొత్తం నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించగా, తాజాగా అనుమతి లభించిందని ఎంపీ స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రైల్వే సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని అడిగిన వెంటనే తక్షణం స్పందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఆరేడు నెలల్లో ఆర్ఓబిల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఎంపీ పేర్కొన్నారు.ప్రస్తుతం మంజూరైన నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిలను పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే చేపడుతున్నందున రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి భారం పడదని, తద్వారా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావడానికి అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. వీటిని నిర్మాణం పూర్తయితే రైల్వే ట్రాక్ ల వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నుంచి వాహన దారులకు, ప్రజలకు వెసులుబాటు లభిస్తుందని ఎంపీ వెల్లడించారు. రానున్న నాలుగేళ్లలో మరిన్ని ఆర్ఓబీల నిర్మాణానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టేందుకు తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు.

# డెంగీ జ్వరాలపై అవగాహన పోస్టర్ల విడుదల

**వ్యాధి లక్షణాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి.**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి...**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.

డెంగీ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ముద్రించిన బ్యానర్లు,పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి శుక్రవారం ఏలూరు కలెక్టరేట్లో విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ తీవ్ర జ్వరం, కండరాల నొప్పులు,కనుగుడ్లు నొప్పులు డెంగీ లక్షణాలన్నారు.వ్యాధి లక్షణాలపై జిల్లాలోని పిహెచ్సిల పరిధిలో అవగాహన,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య సిబ్బంది విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.దోమతెరలు వాడటం,ఇంటి కిటికీలకు, తలుపులకు జాలీలు బిగించుకోవాలన్నారు. తాగి వదిలేసి కొబ్బరి బొండాలు, పాత టైర్లు,ఖాళీ డబ్బాలు, పనికిరాని వస్తువులలో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు.ఎయిర్ కూలర్లు,ఫ్లవర్ వాజ్‌లు,పూల కుండీలు నీటిని తరచూ మార్చుకోవాలని అన్నారు. డ్రైనేజీలో ఆయిల్ బాల్స్ వేసుకోవాలని,మలాథియాన్ టెక్నికల్ మందును ఫాగింగు



ద్వారా దోమలు నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సూచించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఆర్.మాలిని, డియంవో పి.యస్.యస్. ప్రసాదు, ఏయం వో జె.గోవింద రావు, పాల్గొన్నారు.

# డిమాండ్లు నెరవేరకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**ఎ టి ఎ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు.**

ప్రజాభూమి,బుట్టాయిగూడెం.

షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టంతోపాటు, తమ ఇతర డిమాండ్లను నెరవేరకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆదివాసి టీచర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు తెలిపారు. తమ డిమాండ్ల సాధనకు ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద శుక్రవారం రాములు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సలహా మండలి వెంటనే ఏర్పాటు చేయాలని,మెగా డీఎస్సీలో నోటిఫై చేసిన షెడ్యూల్డ్ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులను



మినహాయించి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని రాములు డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చాలంటే మెగా డీఎస్సీ షెడ్యూల్డ్ ప్రాంత పోస్టులను మినహాయించి, ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని, ఏజెన్సీలో ప్రత్యేక డీఎస్సీ ఇవ్వకపోతే గిరిజన నిరుద్యోగులు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్య ఏజెన్సీలో అధికమవుతుంది ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి సోదెం ముక్కయ్య, జాయింట్ సెక్రెటరీ తెల్లం లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తెల్లం రవిప్రసాద్, ఎటిఎ నాయకులు తెల్లం గంగరాజు, సరియం నాగేశ్వరరావు, కొవాసు ఉసయ్య, నూపా పార్వతి, కొమరం లక్ష్మణరావు ఆదివాసి సంక్షేమ పరిషత్తు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా కృష్ణంరాజు, మండల అధ్యక్షులు రవ్వా బసవరాజు, పూనెం మల్లేశ్వరరావు సర్పంచులు కుంజా వెంకటేశ్వరరావు తెల్లం రాములు, బన్నె బుచ్చిరాజు, పిడిఎస్యు నాయకులు బన్నే వినోద్ పోలవరం నిర్వాసితుల హక్కుల సాధన సమితి నాయకులు తెలిపేటి వెంకటరెడ్డి, బడగంటి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన జే ఈ

**ఇంట్లో ఇంకుడు గుంట, కంపోజ్ పెట్టే పై అవగాహన కల్పించిన జె ఈ కె నాగేశ్వరరావు**

ప్రజాభూమి, వి.ఆర్.పురం .





మండల కేంద్రంలోని పెద్దమట్టపల్లి పంచాయితీలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను శుక్రవారం జె ఈ కత్తుల నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల గురించి ప్రతి ఒక్క కార్మికులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒక క్యూబిక్ మీటర్ కు రోజు పని వేతనం 290 నుండి 307 రూపాయల వరకు గరిష్టంగా ఇవ్వడం జరుగుతుందనీ, ప్రతి ఒక్క శ్రామికుడు ఇచ్చిన కొలతలు ప్రకారం పని చేసినట్లయితే 290 నుండి 307 రూపాయలు పొందుతారని అన్నారు.18 సంవత్సరాల వయసు నిండి ఉపాధి పని చేస్తానన్న వారికి వెంటనే సభ్యుల పేర్లు నమోద చేయడం జరుగుతుందని, పెళ్లి అయినవారు కొత్త జాబ్ కార్డు కావాలి అంటే వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ని సంప్రదించవలసిందిగా ఆయన తెలియజేశారు. ఉపాధి పని చేసే ప్రతి శ్రామికుడు కూడా ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన బీమా పథకమును, ప్రధానమంత్రి సురక్ష జీవన యోజన పథకాలను అందరూ కూడా మీ ఆధార్ కార్డు జిరాక్స్ ఎకౌంటు జిరాక్స్ వారి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చి నమోదు చేయించుకున్నట్లయితే ప్రభుత్వం నుండి వచ్చే ఇన్సూరెన్సును పొందుతారని, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకున్నట్లయితే మీరు వాడిన మురికి నీరు ఇంకుడు గుంతలోకి వెళ్లడం వలన అనారోగ్యానికి గురికాకుండా ఉంటారాని, కంపోజ్ పెట్టే దీనినే చెత్త గుంత అంటారనీ, ఇంట్లో వచ్చిన చెత్తను ఒక గుంత ఏర్పాటు చేసి అందులో వేసినట్లయితే మూడు నెలలకు అది వార్మి కంపోస్టుగా తయారవుతుందనీ, ఈ కంపోస్ట్ ని పంట పొలాల్లో పంట దిగుబడి రావడానికి ఉపయోగించుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ చిలకం శంకర్, మెట్ల భూపతి, అశోక్, ముంజుపు శ్రీనివాస్, పెట్టా అనిల్ కుమార్, రేపు సింహాచలం, రేవు రాజారావు, ఉపాధిహామీ శ్రామికులు పాల్గొన్నారు.

# ప్రతిపాక గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



చిన్నమట్టపల్లి పంచాయతీ ప్రతిపాక గ్రామంలో గత కొద్ది రోజులుగా గ్రామ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ పిట్టా రామారావు స్పందించి వారి సమస్యను పరిష్కరించారు. ప్రతిపాక గ్రామంలోనీ రక్షిత మంచినీటి పథకం మోటర్ పాడై పోయింది, పంచాయతీ నిధుల నుంచి వారం రోజుల్లో కొత్త మోటర్, కొత్త బోర్డు తెప్పించి శుక్రవారం వాటిని బిగించి గ్రామస్తుల త్రాగునీటి సరఫరా పునరుద్ధరించారు. అసలే ఎండాకాలం ఆపై త్రాగునీటి సమస్య, గ్రామస్తుల వెతలు తెలుసుకొని సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

# తిరంగ యాత్రకు బయలుదేరి వెళ్లిన బిజెపి నాయకులు

ప్రజా భూమి, కామవరపుకోట

తిరంగయాత్రకు పిలుపునందుకొని కామవరపుకోట మండలం నుండి బిజెపి మండల అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో శ్రేణులు తరలి వెళ్లారు. శుక్రవారం సాయంత్రం ఏలూరు లో రామకోటి సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు జరిగిన భారీ తిరంగా యాత్ర కు కామవరపుకోట మండలానికి చెందిన బీజేపీ మండల, మరియు జిల్లా పదది కారులు హాజరు అయ్యి, నినాదాలతో రామకోటి నుండి బయలుదేరి పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద మానవహారం గా ఏర్పడి ఈ దేశ సైనికులకు మరియు నరేంద్ర మోదీ గారికి సంగీభావం తెలియజేయడం జరిగింది. అదేవిదంగా 19 వ తారీకున కామవరపుకోట మండల హెడ్ క్వార్టర్ లో జరగబోయే తిరంగయాత్రకు మండలం లోని కూటమి నాయుకులు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొని భారత సైన్యానికి మరియు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ గారికి సంఘీభావం తెలియజేశారు. 19వ తేదీన కోటలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# కుండీలలో నిలవ నీళ్లు ఉండకుండా చర్యలు చేపట్టాలి...

## పిడిఎస్ దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుంది...

## అర్బన్ పీహెచ్సీలో జాతీయ డెంగ్యూ దినోత్సవం :డాక్టర్ ఎం.సౌభాగ్య సరోజ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం పట్టణం లోని స్థానిక కృష్ణాలయం వీధి అర్బన్ పీహెచ్సీలో ఆస్పత్రి ప్రధాన వైద్యురాలు ఎం. సౌభాగ్య సరోజ జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఆస్పత్రి సిబ్బందితో కలిసి శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వైద్యురాలు సౌభాగ్య సరోజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రత పాటించాలని, బ్రీడింగ్ సోర్సెస్ ని గుర్తించి దోమలు అభివృద్ధి చెందకుండా చూడాలని, కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఫ్రైడే ని డ్రై డే గా పాటించాలని, ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నెలలు లేకుండా ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని ఆమె అన్నారు. అనంతరం డెంగ్యూ సబ్ యూనిట్ ఆఫీసర్ ఆనంద్ మాట్లాడుతూ డెంగ్యూ అనేది వైరల్ ఫీవర్ అని, ఇది పిడిస్ అనే దోమ కాటు వల్ల వ్యాప్తిస్తుందని, ఈ దోమ పగటిపూట పుడుతుందని అన్నారు. అంతేకాకుండా ఇది ఒక్కొక్కసారి ప్లేట్లెట్స్ పడిపోయి రోగి ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, కాబట్టి దాము వృద్ధి చెందకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎస్ విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ వి సూర్యకాంతం, ఫార్మసిస్ట్ కే మణికుమార్,డీఈవో సాయి దర్శన్,ల్యాబ్ టెక్నీషియన్ జ్యోతి,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీ సమీక్ష సమావేశం.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాల సమీక్ష సమావేశంలో పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి





ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

శాసనమండలి విపక్ష నేత, మాజీ మంత్రి, ఉమ్మడి పశ్చిమ తూర్పు గోదావరి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో కాకినాడ డి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాల సమీక్ష సమావేశంలో పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అంబేద్కర్ కోనసీమ జిల్లా కో ఆర్డినేటర్లు , ఎమ్మెల్సీలు , మాజీ ఎంపీలు,మాజీ ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మన్లు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క ప్రాథమిక ఉన్నత పాఠశాలను రీ కన్స్ట్రక్షన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని క్యాంప్ ఆఫీస్ లో జీవో నెంబర్ 117 విత్ డాల్ భాగంగా పాఠశాల రీ కన్స్ట్రక్షన్ కి సహకరించిన జగ్గంపేట శాసనసభ్యులుజ్యోతుల నెహ్రూ ని నియోజకవర్గ మండల విద్యాశాఖ అధికారులు రాయి స్వామి, ఏ సుబ్రమణ్యేశ్వరరావు,నాయక్, చిన్నారావు, జిల్లా యుటిఎఫ్ నాయకులు పడాల వీర వెంకట సత్యనారాయణ (పివివి) తదితరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. శాసనసభ్యులు జరిగిన రీ కన్స్ట్రక్షన్ పై సంతృప్తి వ్యక్తం చేస్తూ రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నాణ్యత గల విద్యను అందించాలని దానికి శాసనసభ్యులుగా సంపూర్ణ మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలియజేయడమైనది..

# మహిళలచే సాంప్రదాయ తిరుచ్చి పల్లకిసేవ

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమజిల్లాలోని అమలాపురం వద్దబందారులంక బిళ్ళవారివీధిలో వేంచేసి యున్న శ్రీపద్మావతి అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మహిళల చే సాంప్రదాయతిరుచ్చి పల్లకిసేవ అత్యంతవైభవంగా నిర్వహించారు. శ్రీవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవములలో భాగంగా ప్రత్యేకంగా అలంకరించిన తిరుచ్చి పల్లకిపై స్వామి, అమ్మవార్ల ను ఉంచి పురవీధులలో మంగళ వాయిద్యాలు,భక్తుల గోవింద నామస్మరణలతో 300 మంది మహిళల చే తిరుచ్చి పల్లకిసేవ సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో జరిపారు.దారి పొడవునా భక్తులు స్వామి,అమ్మవార్లకు మంగళ హారతులు సమర్పించారు.. పల్లకి సేవలో అన్నదాన మహిళా సేవ సమితి సభ్యులు ఏక రూప చీరలు ధరించి పాల్గొన్నారు.బందారులంక శ్రీశ్రీనివాస భజన మండలి వారు చేపట్టిన కోలాటం నృత్యాలు విశేషముగా ఆకొట్టుకొన్నాయి.తొలుత ఆలయ అర్చకులు భీరక భీమేశ్వరరావు అర్చకత్వంలో చింతపట్ల కృష్ణ రామమోహనరావు,విజయలక్ష్మి దంపతులచే స్వామి,అమ్మవార్లకు విశేష పూజలు అభిషేకములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ శ్రీనివాసా బాలమిత్ర సంఘ ప్రతినిధులు బల్ల సత్తిరాజు బూడిద సత్యనారాయణ కారుపర్తి మల్లేష్ చింతా హేమ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి పార్టీ ఉభయ గోదావరి జిల్లాల సమీక్ష సమావేశం లో పాల్గొన్న జ్యోతుల చంటిబాబు

ప్రజా భూమి జగ్గంపేట

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయగోదావరి జిల్లాల సమీక్ష సమావేశంలో పాల్గొన్న జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు హాజరయ్యారు మరియు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉభయగోదావరి జిల్లాల ప్రాంతీయ సామాన్యయా కర్త శాసనమండలి ప్రతిపక్ష నేత శ్రీ బొత్స సత్యనారాయణ హాజరయ్యారు మరియు కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ దాడిశెట్టి రాజా ,రాజ్యసభ సభ్యులు శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ,మరియు మాజీ మంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ శ్రీ కొరసాల కన్నబాబు, నరసాపురం జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ ముదునూరి ప్రసాద్ రాజు, మాజీ ఎంపీ శ్రీ వంగా గీత విశ్వనాథ్, కాకినాడ సిటీ ఇంచార్జ్ ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు శ్రీ జక్కంపూడి రాజా, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతం కోసం మరియు కార్యకర్తలు కోసం ప్రస్తావించి శ్రీ బొత్స సత్యనారాయణ మాట్లాడారు వైఎస్ఆర్సిపి నాయకులు పార్లమెంట్ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణ రాజు రెండు జిల్లాల సామాన్యవ కర్తలు ఎమ్మెల్యేలు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు



# ప్రకృతి వ్యవసాయం పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన పోషకాలు గల ఆహారం లభిస్తుంది.

## జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎలియాజర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పెరటి తోటలపై శిక్షణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం మండలంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (డిపిఎం) జె.ఎలియాజర్ ఆధ్వర్యంలో రింగ్స్ లో పెరటి తోట ను పెంచే విధానంపై శిక్షణను ఇచ్చారు. ఇంటి వద్ద ఖాళీ ప్రదేశంలో రింగులు ఏర్పాటు చేసుకొని ఇసుక, ఘనజీవామృతం, కోకో పిట్, బయోచార్, మట్టి ని ఉపయోగించి శాశ్వత పెరటి తోటను తయారు చేసుకునే విధానంపై రైతులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎలియాజర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన పోషకాలు గల ఆహారం లభిస్తుందని, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో ఇంటి వద్దనే రింగ్స్ లో పెరటి తోటలు వేసుకుని నాణ్యమైన పోషకాలు కలిగిన కూరగాయలు, ఆకుకూరలు పొందవచ్చునని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయలు తినడం వలన రోగాల బారిన పడకుండా మనిషి ఆరోగ్యంగా ఉండవచ్చునని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం చేకూరుతుందని అన్నారు. ఎన్ ఎఫ్ ఏ నాయుడు మాట్లాడుతూ ప్రతి మానవునికి ముఖ్యంగా కావలసింది ఆరోగ్యం. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలను తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. మాస్టర్ ట్రైనర్ (యమ్ టి) మజ్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలందరూ ప్రకృతి వ్యవసాయం ద్వారా కావలసిన ఆకుకూరలు, కూరగాయలను పెరటి తోటల ద్వారా ఇంటి వద్దనే పండించుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, మనతో పాటు మన పిల్లలు, తర్వాత తరాల వారు కూడా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. జిల్లా కోఆర్డినేటర్ గణేష్ మాట్లాడుతూ అన్ని రకాల ఆకుకూరలు, కాయగూరలు కెమికల్స్ వాడకుండా ప్రకృతి వ్యవసాయం ద్వారా సంవత్సరం అంతా ఇంటి వద్దనే ఏ విధంగా పండించు కోవాలనేది రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నఫ అప్పలనాయుడుజిల్లా కోఆర్డినేటర్ గణేష్ ఎం టీ మజ్జి నాగేశ్వర రావుయూనిట్ ఇన్చార్జి బి.వి .వి . సత్యనారాయణ ఎం.యేసు బాబు బురమ్మ , వెంకట లక్ష్మి , రాజా రత్నం,బాలయ్య డి ఎం ఎం టి లు గౌరీ,కృష్ణ అర్జున డిజిటల్ 2 దేవి చిన్నబాబు ఏపీ సి ఎన్ ఎఫ్ మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ హాజరు అవ్వడం జరిగింది

# లేడీ కిల్లాడి దొంగలను అరెస్టు చేసి 60 గ్రాముల బంగారం లక్ష యాభై వేలు నగదులు స్వాధీనం

## ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఉత్తర్వులు మేరకు పెద్దాపురం డి.ఎస్.పి డి శ్రీహరి రాజు ఆధ్వర్యంలో ప్రతిపాడు సిఐ బి సూర్య అప్పారావు మరియు అన్నవరం ఎస్ఐ బస్సులలో జరుగుతున్న దొంగతనం కేసులలో సిబ్బందితో కలిసి రెండు టీములుగా ఏర్పడి బస్సులలో దృష్టి మరల్చి , దొంగతనం చేసే ఇద్దరు మహిళా దొంగలను అన్నవరం ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలో ఈరోజు ఉదయం 9 గంటల 30 నిముషాల లో ఈ క్రింది కేసులలో అదుపులోనికి తీసుకుని ,ఈ క్రింది చోరీ సొత్తును మధ్యవర్తుల సమక్షం లో స్వాదిన పర్చుకోన్నాము . అన్నవరం స్టేషన్ కేసులో 60 గ్రాముల బంగారం ప్రతిపాడు పోలీస్ స్టేషన్ కేసులో 1,50,000 డబ్బులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.ముద్దాయిలు నక్క వెంకటలక్ష్మి రామవరప్పాడు, విజయవాడ.సిటి ,ఎన్టీఆర జిల్లా .నక్క మంగ ఏలియాస్ జంగాల మంగ రామవరప్పాడు, విజయవాడ సిటి ,ఎన్టీఆర్ జిల్లా

**ప్రజలకు సూచనలు**

ప్రజలు బస్సులలో ప్రయాణం చేసేటప్పుడు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు మీకు దగ్గరలో ఉంటూ మీ దృష్టి మరల్చి మీ యొక్క బ్యాగులోని బంగారు వస్తువులను మరియు నగదును దొంగలిస్తారు కావున తోటి ప్రయాణికులతో అప్రమత్తంగా ఉండండి. వేసవికాలం సెలవులు సందర్భంగా ఎవరైనా ఊరు విడిచి ఇంటికి తాళం వేసి వేరే ఊరు వెళ్లిన యెడల సమాచారాన్ని మీ లోకల్ పోలీస్ స్టేషన్ కి తెలియపరచగలరు మరియు విలువైన వస్తువులను బ్యాంకులలో బ్యాంకుల లాకర్లలో ఉంచుకోగలరు.

# అందరికీ పెట్రోల్ డీజిల్ అందుబాటులో ఉండేందుకే పెట్రోల్ బంక్ ని ఏర్పాటు చేశాం..

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తోట నవీన్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు





మాజీ జెడ్పీటీసీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోట నవీన్ ప్రత్తిపాడు కిర్లంపూడి రోడ్డులో అందరికీ అందుబాటులో పెట్రోల్ డీజిల్ ఉండేందుకే నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంకు ఏర్పాటు చేశాం అని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణుడు మాజీ హోం శాఖామాత్యులు నిమ్మ కాయల చిన రాజప్ప, జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ కాకినాడ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) , డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం తో కలసి ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు. తొలుత మాజీ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రత్తిపాడు చేరుకోగా ఆయనకు ఎమ్మెల్యే సత్యప్రభ ఘన స్వాగతం పలికి పార్టీ కార్యాలయం లోనికి ఆహ్వానించారు. అనంతరం ఆయనకి శాలువా కప్పి తమ కార్యాలయానికి విచ్చేసినందుకు ఎమ్మెల్యే సత్య ప్రభ కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు . ఈ కార్యక్రమంలో యాళ్ల జగదీష్ తో పాటు కుటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలకు నిరసనగా అర్ధనగ్న ప్రదర్శన

## - మట్టి మాఫియాను అడ్డుకున్న తీరతామంటూ హెచ్చరించిన ఎఫ్.కె.పాలెం రైతులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం మండలం ఎఫ్.కె.పాలెం గ్రామంలో గల పాపిడి దొడ్డి చెరువులో కొందరు ఇటుక బట్టీల వ్యాపారులు అక్రమంగా మట్టిని తరలించకపోయేందుకు ఇప్పటికే సిద్ధపడ్డారని, యంత్రాలను అడ్డుకొని అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయించామని స్థానిక రైతులు తెలిపారు. అయినా బట్టి వ్యాపారులు తమ ప్రయత్నాలను నిలుపుదల చేయకపోవడంతో శుక్రవారం పాపిడిదొడ్డి చెరువు వద్ద రైతులు వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు. అర్ధనగ్న ప్రదర్శన ద్వారా తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు జవ్వాది కృష్ణ మాధవరావు, ముమ్మిడి వెంకన్న బాబు, మలిరెడ్డి పల్లపురాజు, రెడ్డి సత్యనారాయణ, జీను స్వామి, ఎఫ్.కె. పాలెం కందరాడ గ్రామాల సర్పంచులు ముమ్మిడి శేఖర్, సైతన ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ తమ వ్యాపార స్వలాభాల కోసం కొందరు ఇటుకుల బట్టి వ్యాపారులు గ్రామంలోని చెరువులో ఉన్న మట్టిని అక్రమంగా తరలించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఒక రైతు పేరుతో అనుమతి తీసుకుని పెద్ద ఎత్తున మట్టిని తరలించేందుకు రెడీ అయ్యారన్నారు. గ్రామానికి చెందిన సుమారు 300 మంది రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చెరువు పెద్ద పెద్ద గోతులతో ఉండగా సాగునీరు సక్రమంగా అందడం లేదన్నారు. మళ్ళీ గనుక చెరువులో మట్టి తవ్వకాలు జరిగితే ఏటా రైతులు భారీగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు తమ సమస్యను గుర్తించి చెరువులో మట్టి తవ్వకాలను తక్షణమే నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు. ఒక మహిళా రైతు పేరుతో అనుమతి తీసుకుని ఆ రైతుకు సంబంధం లేకుండా మట్టి మాఫియా వారు తమ బట్టీలకు మట్టిని తరలించుకొనేందుకు అధికారులను సైతం తమ వైపునకు తిప్పుకున్నారని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. రైతుల సమస్యలను కాదని మట్టిని గనుక తరలిస్తే యంత్రాలను అడ్డుకుని తీరతామని ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడి చక్రరావు, వెన్నా అర్జునరావు, కర్రిపోతుల నల్లయ్య, కృష్ణ, మత్య దొంగబ్బాయి, మత్య చిన్నోడు, సామిదాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం

## హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద కొలువై ఉన్న శ్రీ సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఏట వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజులు ఉత్సవాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర



చౌదరి, ఆలయ కమిటీ సభ్యులు ముమ్మిడివరపు లలిత బాబులు తెలిపారు. ఈ ఆలయం వద్ద పౌర్ణమి సందర్భంగా ఇప్పటి వరకు 55 పౌర్ణమిలు దిగ్విజయం గా పూర్తి చేసాము. గత 7 సంవత్సరాల నుంచి ఈ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ల ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీవన మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, రేఖ బుల్లి రాజు, బస్వా చినబాబు, భూపాలపట్నం ప్రసాద్, మండపాక అప్పన్న దొర, రాయి సాయి,అమ్మ వారి ప్రసాదాన్ని స్వీకరించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భారతదేశంలో లేపాక్షి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పోస్టల్ శాఖ. ఆలయముఖ చిత్రంతో పోస్టల్ కార్డు విడుదల.

ప్రజా భూమి, లేపాక్షి




భారతదేశంలో ప్రపంచ పర్యాటక క్షేత్రమైన లేపాక్షి ఆలయానికి పోస్టల్ శాఖ మరో ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చిందని ఆంధ్రప్రదేశ్ చీఫ్ పోస్ట్మాస్టర్ జనరల్ ప్రకాష్, కర్నూల్ రీజినల్ పోస్ట్మాస్టర్ జనరల్ ఉపేందర్లు పేర్కొన్నారు. లేపాక్షి లోని చేతన కన్వెన్షన్ హాల్లో లేపాక్షి ఆలయం ఒక చిత్రంతో పోస్టల్ కార్డు , నంది చిత్రంతో స్టాంపింగ్ స్టాంపును విడుదల చేశారు. హిందూపురం పోస్టల్ డివిజనల్ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో ఆంధ్రప్రదేశ్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ప్రకాష్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యాటక చిత్రపటంలో పేరెందుక గన్న లేపాక్షి ఆలయానికి పోస్టల్ శాఖ దేశవ్యాప్తంగా మరింత వ్యాప్తి లోకి తెచ్చిందన్నారు. భారతదేశంలో మారుమూల గ్రామాల్లో కూడా లేపాక్షి గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా లేపాక్షి ఆలయం ముఖచిత్రాన్ని, నంది విగ్రహాన్ని పోస్టల్ శాఖ తీసుకువచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న పోస్టల్ శాఖ దేశంలో అతిపెద్ద విభాగమని పేర్కొన్నారు. ప్రజలు పోస్టల్ సేవలను వినియోగించుకునే విధంగా ప్రతి ఉద్యోగి ప్రచారం చేయాలన్నారు. బ్యాంకులతో సమానంగా ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పోస్టల్ శాఖ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించిన మహిళా పోలీస్

ప్రజా భూమి, లేపాక్షి



లేపాక్షి మండల పరిధిలోని బిసల మానేపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో కిశోర బాలికలకు ఆరోగ్యం పై మహిళా పోలీసు శ్రావణి అవగాహన కల్పించారు. బాలికలు రక్తహీనత పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, మొలకెత్తిన విత్తనాలు వంటివి క్రమం తప్పక తీసుకోవాలన్నారు. విద్యాభ్యాసం కొనసాగించాలన్నారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు బాలికల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాల్యవివాహాలు ఎక్కడ జరిగిన అంగన్వాడీ కార్యకర్తలు వెంటనే ఉన్నతాధికారులకు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీలు గీత, మమత, లక్ష్మీదేవి, ఆదిలక్ష్మి, ఎల్లమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ కు అరుదైన జ్ఞాపికను అందజేసిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురం జిల్లా పర్యటనలో పాల్గొని శుక్రవారం నగరంలోని జేఎన్టీయూ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి హెలిక్యాప్టర్ లో బయలుదేరి వెళ్లిన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. అరుదైన జ్ఞాపకం అందజేశారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరపున డిస్ట్రిక్ట్ గిఫ్ట్ హ్యాంపర్ ను మంత్రి నారా లోకేష్ కి జిల్లా కలెక్టర్ అందించారు. డిస్ట్రిక్ట్ గిఫ్ట్ హ్యాంపర్ లో అరటి నారతో చేసిన బ్యాగ్, పట్టు శాలువా, తోలుబొమ్మలాట తెలిపే బెడ్ ల్యాంప్, రాయదుర్గంలో తయారుచేసిన స్లింగ్ బ్యాగ్ తో కూడిన గిఫ్ట్ హ్యాంపర్ మంత్రికి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా బ్యాగ్ గురించిన వివరాలను జిల్లా కలెక్టర్ తో ఆసక్తిగా మంత్రి అడిగి తెలుసుకున్నారు.

## మంత్రి లోకేష్ దృష్టికి పీటీసీ గ్రౌండ్ సమస్య

**- శాప్ ఛైర్మన్ రవినాయుడు విజ్ఞప్తి- తక్షణ పరిష్కారానికి లోకేష్ ఆదేశాలు**

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురంలోని పీటీసీ గ్రౌండులోకి క్రీడాకారులను, వాకర్స్‌ను లోపలికి అనుమతించకుండా అధికారులు ఇబ్బంది పెడుతున్న విషయాన్ని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. గత ఐదు దశాబ్ధాలుగా పీటీసీ గ్రౌండును వినియోగించుకుంటున్నామని, కానీ ఇటీవల కాలంలో మమ్మల్ని లోపలికి అనుమతించడం లేదని పలువురు క్రీడాకారులు, వాకర్స్ కలిసి శాప్ ఛైర్మన్‌కు విన్నవించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అనంతపురం పర్యటనకు విచ్చేసిన మంత్రి లోకేష్‌కు క్రీడాకారుల, వాకర్ల సమస్యను వివరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని శాప్ ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ హెూంమంత్రితో తక్షణమే మాట్లాడి సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు. పీటీసీ గ్రౌండుకు వచ్చే క్రీడాకారులను, వాకర్లను, ప్రజలను ఇబ్బందుకు గురిచేయొద్దని, ఇబ్బందులకు గురిచేసే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి శాప్ ఛైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిన్నారి సుంకర నవనీని అభినందించిన మంత్రి నారా లోకేష్

ప్రజాభూమి, అనంతపురము




రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం గుత్తిలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆసక్తకర సన్నివేశం చోటుచేసుకుంది. కేంద్రీయ విద్యాలయ అనంతపురం శాఖలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి సుంకర నవని మంత్రిని మెప్పించారు. ఈ సందర్భంగా సుంకర నవని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు తాను నిర్వహిస్తున్న "ఏక్ పెడ్ మాకే నాం" కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటు కార్యక్రమాన్ని వివరించారు. ప్రభుత్వ స్కూళ్ల, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ప్రతి ఆదివారం, ఇతర సెలవు దినాలలో మొక్కలు నాటడం హాబీగా పెట్టుకుని ఇప్పటివరకు 117 మొక్కలను నాటినట్లు చిన్నారి వివరించారు. అలాగే దాదాపు 1300 మొక్కలను తన తోటి మిత్రులకు, అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతేగాకుండా ట్రీ గార్డ్ ఫండ్ కోసం పొదుపు చేసిన హుండీని మంత్రి నారా లోకేష్ కు అందజేశారు. ఈ హుండీని మంత్రి తిరిగి చిన్నారికి ఇస్తూ, ఇంకా ఫండ్ వసూలు చేయమని సూచించారు. మొక్కల సంరక్షణకు స్వయంగా వాడుకోమని ప్రోత్సహించారు. అలాగే చిన్న వయసులోనే ప్రకృతిపై, పర్యావరణ పరిరక్షణ పట్ల సామాజిక స్పృహ కలిగి ఉండడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో విద్యార్థిని అనేక మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ బృహత్కర కార్యక్రమానికి సహకరిస్తున్న చిన్నారి నవని తల్లిదండ్రులను, గురువులను మంత్రి లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎవరి ప్రయోజనాల కోసమో గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్ట్

**-నాలుగు దశాబ్దాలుగా హంద్రీనీవా అస్తవ్యస్తం**

**-31వ తేదీన కృష్ణానది సిద్దేశ్వరంలో బహిరంగ సభ**

**-సదస్సులో జలసాధన సమితి నాయకులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్





రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అట్టహాసంగా నిర్మాణం చేస్తున్న గోదావరి- బనకచర్ల లింకు ప్రాజెక్టు ఎవరి ప్రయోజనాల కోసం తెరపైకి తెచ్చారో రాయలసీమ ప్రజలకు వివరించాలని జలసాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పెన్ననర్ల భవన్ లో సాగునీటి సమస్యలు- పరిష్కార మార్గాలు అనే అంశంపై జలసాధన సమితి ఆధ్వర్యంలో నదస్సు జరిగింది. ఈ నదస్సులో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకటరామిరెడ్డి, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు అట్టహాసంగా ప్రకటించి, నిర్మాణం చేస్తున్న గోదావరి-బనకచర్ల లింకు ప్రాజెక్టు అస్పష్టంగా, గందరగోళంగా ఉందన్నారు. రూ. 80 వేల కోట్ల రూపాయలతో సిడిపి పద్ధతిలో మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామంటూ సీఎం చెబుతున్న విషయం నమ్మ సఖ్యంగా లేదన్నారు. పిపిపి పద్ధతిలో సాగునీటి ప్రాజెక్టు ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. రాయలసీమకు నీటిని తీసుకుపోవడానికి అన్ని పార్టీలు అంగీకరించిన పోతిరెడ్డి పాడు వంటి ప్రాజెక్టు తో పాటు నాలుగు దశాబ్దాల కిందట ప్రారంభించిన హంద్రీనీవా ప్రాజెక్టును నేటికీ పూర్తి చేయలేదన్నారు. పాలకులు మారుతున్నారు, ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ హంద్రీనీవా పాజెక్టు నేటికీ అస్తవ్యస్తంగా ఉందని అవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం శ్రీశైలం డ్యాం నుంచి 127 టీఎంసీ వరద నీళ్లు సముద్రం పాలు అవుతున్నాయన్నారు. కేవలం 40 టిఎంసిల నీటి కోసం రూ. 80 వేల కోట్లు వెచ్చించి. ప్రాజెక్టులు తెరపైకి తీసుకురావడం వెనక అంతర్యం ఏమిటన్నారు. ఒక్క హంద్రీనీవా కాకుండా రాయలసీమలో అన్ని ప్రాజెక్టులు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 46 శాతం భూభాగం ఉన్న ప్రాంతం రాయలసీమ అన్నారు. 55 శాతం భూభాగం ఉన్న జిల్లాలకు రూ.90 వేల కోట్లు ఖర్చు చేశారని, సర్కారు జిల్లాల్లో గోదావరి నదీ జలాలు పుష్కలంగా ప్రవహిస్తున్న ఈ ప్రాంతంలో ఇంత ఖర్చు చేయాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నించారు. 2009 లో వరదలు వచ్చిన సమయంలో శ్రీశైలం ప్రాజెక్టుకు గొయ్యిపడిందని, ఇది మరమ్మత్తు చేయాలంటే రూ.10 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు చేశారని తెలిపారు. 10 సంవత్సరాలు అవుతున్న రూ. 10 కోట్లు నిధులను ఈ ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. వాటన్నింటిని వదిలేసి ఇంత భారీ ఖర్చుతో ఈ ప్రాజెక్టును హడావుడిగా తెరమీదకు ఎందుకు తెచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని శాసనసభలో రాయలసీమ అభివృద్ధి మండలిని ఏర్పాటు చేస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. ఇకపోతే దేశంలోనే కరువుకు నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లా అక్షర క్రమంలోనే కాదు ఆత్మహత్యలు, కరువు కాటకాల్లో ప్రథమ స్థానంలో ఉంటుందన్నారు. ఈ జిల్లాకు హంద్రీనీవా ప్రాజెక్టు ఒక్కటే శరణ్యమని, అలాంటి ప్రాజెక్టును చంద్రబాబు నాయుడు ప్రభుత్వం హంద్రీనీవా ప్రాజెక్టు నిర్దేశించిన ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా మాల్యాల నుంచి జీడిపల్లి వరకు 3850 క్యూసెక్కులకు జీడిపల్లి నుంచి క్రిందకు కాలువ వెడల్పు చేయకుండా లైనింగ్ చేయటానికి వనులు ప్రారంభించడం అప్రజా స్వామికమైన చర్యగా పేర్కొన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఉన్న సమయంలో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి హంద్రీనీవా మెయిన్ కాలువ సామర్థ్యాన్ని 6300 క్యూసెక్కులకు పెంచుతూ తీసుకువచ్చిన జీఓ నెంబరు 404, 406లను రద్దు చేసి ప్రారంభించిన పనులను వెంటనే నిలిపివేయాలన్నారు. మృత నదిగా మారబోతున్న పెన్నా నదిని బ్రతికించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసే విధంగా చంద్రబాబు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కృష్ణానదిపై సిద్దేశ్వరం వద్ద అలుగు నిర్మించాలని ఈ నెల 31వ తేదీన కృష్ణానది సంగమేశ్వరం వద్ద జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతు దానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సదస్సులో జలసాధన సమితి నాయ కులు పరిగి నవీన్, జమీల్, ఆదినారాయణ, అమానుల్లా జయరాం రెడ్డి, సోమందేపల్లి హనుమంత రెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు రాజశేఖర్ రెడ్డి, లెక్చరర్ గంగిరెడ్డి, తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం నాయకులు రవికుమార్, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి బాబావాలి, ఏఐటీయూసీ నాయకులు వినోద్ కుమార్ చలివెందుల లక్ష్మీనారాయణ రెడ్డి తిప్పేస్వామి నవీన్ చైతన్య సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మార్కెట్ సమస్యలను పరిష్కరిస్తాం -కన్సల్టెంట్ తో కలిసి పరిశీలించిన చైర్మన్, కమిషనర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ నడిబొడ్డులో ఉన్న మున్సిపల్ మార్కెట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కన్సల్టెంట్ బృందాన్ని ఇక్కడకు రప్పించింది. ఆ బృందంతోపాటు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు అక్కడ పర్యటించారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ బృందం ప్రతినిధి షబ్బీర్ కు మార్కెట్ గురించి, అక్కడ ఉన్న వ్యాపారుల గురించి అధికారులు వివరాలు తెలిపారు. హిందూపురం జిల్లా కేంద్రం అవుతుందని ఊహించి అనేకమంది మున్సిపల్ కాంప్లెక్స్ సముదాయాన్ని ఎక్కువ గుడ్ విల్ వెచ్చించి సొంతం చేసుకున్నారన్నారు. అయితే ఇక్కడున్న స్థానిక కారణాల వల్ల వ్యాపారాలు ఎవరూ తమ షాపు రూములు తెరిచి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించలేకపోతున్నారన్నారు. తోపుడు బండ్లు విపరీతంగా మార్కెట్ చుట్టూ వ్యాపారాలు కొనసాగించడం హెూల్ సేల్ మార్కెట్ పరిగి బస్టాండ్ లో షెడ్లు వేసుకోవడం ద్వారా మున్సిపల్ కాంప్లెక్స్ కు వ్యాపారస్తులు తమ గదులు తెరవడం లేకుండా పోతున్నారని, నెలలు తరబడి అద్దె మున్సిపాలిటీకి బకాయి ఉన్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో దీని ప్రక్షాళన చేయాలని కన్సల్టెంట్ ద్వారా సూచనలు తీసుకొని పరిష్కార మార్గం తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. జటిలమైన సమస్య త్వరలోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, అయూబ్, నాయకులు దుర్గా నవీన్, వెంకటేశ్వర్ రెడ్డి, ఏఈ జనార్ధన్, ఆనందరాజు శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదంగా సురప్పకట్టనుతీర్చిదిద్దుతాం -సుందరీకరణ కోసం అటవీ,మున్సిపల్ అధికారుల సందర్శన

**-ఉద్యానవనం, బోటింగ్ ఏర్పాటుకు చర్యలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని సూరప్ప కట్టను ఆహ్లాద కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు.శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చొరవతో హిందూపురం పట్టణం సూరప్ప కట్ట చెరువు ప్రాంతంలో ప్రజలకు ఆహ్లాదకరమైన కనువిందు కలిగించడంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, జిల్లా అటవీ శాఖ అధికారి, తదితర శాఖల అధికారులు అక్కడ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులతో చర్చించి ప్రజలకు ఉల్లాసం, ఆహ్లాదం కలిగించేందుకు అవసరమైన ఎలాంటి చర్యలు తీసుకోవాల్సి ఉందని అధికారులతో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ, త్వరలోనే సూరప్ప కుంట ప్రాంతమంతా సుందరీకరణ చేస్తూ నీటితో నింపి బోటింగ్, పచ్చదనం, ఉద్యానవనం, వాకింగ్ ట్రాక్ ఇతరత్రా ప్రజలకు ఉపయోగపడే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. చెరువు ప్రాంతాన్ని చదును చేసి నీటితో నింపడం, పచ్చదనంతో కళకళ లాడే విధంగా ఈ ప్రాంతమంతా తయారు చేసే విధంగా పచ్చదనంతో నింపడం ఇతరత్ర పనుల గురించి వేవ్ కన్సల్టెంట్ కంపెనీ తో డిజిటల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయమని తెలిపారు. అందుకు సంబంధించిన కన్సల్టెంట్ కంపెనీ కూడా ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రభుత్వంతో చర్చించి అందుకు అవసరమైన నిధులు సమకూరుస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఆయా పనులను పూర్తి చేసి ప్రజలకు కనువిందు కలిగించే సుందర పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెన్సీ ప్రతినిధులు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## "అనంత" ప్రాంతానికి మరిన్ని రైలు సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలి

**- కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్నని కోరిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ శుక్రవారం అనంతపురం రైల్వే స్టేషన్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రైల్వే మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రయాణికుల సౌకర్యాల అభివృద్ధి వంటి అంశాలపై మంత్రితో వివరంగా చర్చించారు. అనంతపురం ప్రాంతానికి మరిన్ని రైలు సర్వీసులు అందుబాటులోకి రావడం, రైల్వే మౌలిక సదుపాయాల ఆధునికీకరణ వంటి అంశాల్లో కార్యాచరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే అభివృద్ధిపై జరిగిన లోతైన చర్చలో, అనంతపురం %-% బెంగళూరు రైల్వే సర్వీసుకు భారత రైల్వే శాఖ ఆమోదం లభించడంలో ముఖ్యపాత్ర పోషించిన కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న గారికి అనంతపురం ప్రజల తరపున ఎంపీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా, ఢిల్లీకి వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురంలో హాల్ట్ కల్పించాలని, అలాగే ధర్మవరం - మచిలీపట్నం రైలుకు రాయచెరువు స్టేషన్లో నిలుపుదల కల్పించాలని మంత్రిని ఎంపీ కోరారు. కేంద్ర మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ డిఆర్ఎం, రైల్వే కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సమస్యలను కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**- రైల్వేస్టేషన్ లో రైల్వే మంత్రి సోమన్న ని కలిసిన దగ్గుపాటి**

**- రైల్వే స్టేషన్ లో జరుగుతున్న ఆధునికీకరణ పనులు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ**

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురం రైల్వే స్టేషన్ పరిధిలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమన్న దృష్టికి తీసుకెళ్లారు. పలు కార్యక్రమాల్లో భాగంగా జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రితో రైల్వే స్టేషన్ లోని విఐపి లాంజ్ లో ఎమ్మెల్యే దగ్గుపాటి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రైల్వే స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఆధునికీకరణ, అభివృద్ధి పనుల గురించి చర్చించారు. రైల్వేస్టేషన్లో లిఫ్టులు, ఎక్సలేటర్ల నిర్మాణం గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే వాటి నిర్మాణాలు జరుగుతున్నాయని ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల సంఖ్యకు అనుకూలంగా కోచ్ లను పెంచాలని మంత్రిని కోరారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అంశాలన్నింటిపై రైల్వే మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. ప్రయాణికులకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## నేషనల్ డెంగ్యూ డే సందర్భంగా పలుగురాళ్ళ పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి ఆధ్వర్యంలో ర్యాలీ

### వైద్య అధికారి డాక్టర్ వి. జాన్సీ

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం




బ్రహ్మంగారి మఠం మండలం లోని పలుగురాళ్ల పల్లె పి హెచ్ సి లో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఈ రోజు పీహెచ్సి లో వైద్యాధికారి డాక్టర్.వి. ఝాన్సీ ఆధ్వర్యములో ర్యాలీ నిర్వహించడమైనది. అనంతరం డాక్టర్ జాన్సీ మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం అనేది బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి, అని మరియు రెండవసారి డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాధం ఉందని తెలిపారు. అలాగే మన పరిసరాలలో డ్రైనేజీ నీరు మరియు వ్యర్థలల్లో నీరు ఎక్కువ రోజులు నిలువ ఉంచకుండా, రాత్రి సమయం లో ఆరు బయట నిద్రించే వారు దోమతేరలు వాడడం వలన డెంగ్యూ నుండి కాపాడుకో గళం అని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎం.వెంకటేశ్వర్లు, వై.వి. సుబ్బమ్మ, ఎం.వెంకట రెడ్డి, కృష్ణఫర్ , లాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, ఏ యన్ యం లు,ఆశలు వర్కర్స్,ప్రజలు పాల్గొన్నారు. పాళ్ళగురాళ్ల పల్లె గ్రామములో మానవహారం ర్యాలీ నిర్వహించి దోమల నివారణకు ప్రతిజ్ఞ చేయడమైనది అని తెలిపారు.

## క్రికెట్ మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించిన జిల్లా ఉపాధ్యక్షుడు

ప్రజా భూమి తొండూరు



పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న వైయస్సార్ క్రికెట్ స్టేడియంలో వైయస్ అభిషేక్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం కడప జిల్లా ఉపాధ్యక్షులు డివి శశికాంత్ రెడ్డి పులివెందుల రాఘవరెడ్డి వర్సెస్ ఎర్రబల్లి అంబేద్కర్ బుల్స్ రెడ్డి టీం క్రికెట్ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటమిలో సహజమే అన్నారు. విన్నర్స్ కు 55000, రన్నర్స్ 25000, మూడో బహుమతి 10000 నాలుగో బహుమతి 5000 ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు.

## రైతు సంక్షేమమే ధ్యేయం- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

### - రైతుబజార్ ని వినియోగంలోకి తేవాలి- జిల్లా కలెక్టర్ కీ విన్నపం

ప్రజాభూమి, వేంపల్లె



రైతు సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వాల ధ్యేయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం గండి క్షేత్రానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ని ఆయన కలిశారు. అనంతరం వేంపల్లె పట్టణంలో దాదాపు రూ.1.20 కోట్లతో నిర్మించిన రైతు బజార్ ని వినియోగంలోకి తేవాలని, చర్యలకు ఆదేశించాలని విన్నవించారు. చూట్టు ఉన్న ఐదు మండలాలకు వేంపల్లె కేంద్ర బిందువుగా ఉందని, రైతు బజార్ వినియోగంలోకి వస్తే అటూ రైతులకు, వినియోగదారులకు ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే రైతు బజార్ వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలకు ఆదేశిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు.

## ఆపరేషన్ సింధూర్ యాత్రలో పాల్గొన్న హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా

ప్రజాభూమి, పులివెందుల



ఆపరేషన్ సింధూర్ తిరంగా యాత్రలో కార్యక్రమం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విజయవాడ లోని ఎమ్. జి. రోడ్డు లో గల మున్సి పల్ స్టేడియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ స్టేట్ హజ్ కమిటీ చెర్మెన్ షేక్. హస్సన్ భాషా , స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా , రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి.ధర్షిత్ పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలను చిన్నారులను సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దేశం మొత్తం భారత సైన్యనికి తోడుగా ఉంటుందని దేశ భక్తి పాటలు, ఆటలతో ప్రదర్శనలు నిర్వహించారు.అనంతరం హజ్ కమిటీ పెద్దలు మాట్లాడుతూ దేశ సైనికులకు దేశం ఎప్పు డు తోడుగా ఉంటుంది అలాగే భారత దేశం కోసం మైనార్టీలము కూడా ఎల్లపుడు తోడుగా ఉంటాం అన్నారు. జై హిందూస్తాన్, జై జై హిందూస్తాన్ అని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సభ్యులు సయ్యద్. మోహిబ్, ఫజుల్ రహమాన్, షేక్. సమద్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ని కలిసిన బ్యాంకు చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల



శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని పులివెందులలోని ఆయన నివాసంలో కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గా ఇటీవల నియమితులైన బి సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా శుక్రవారం ఆయనను కలిశారు.ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని దుష్యాల్వాతో సత్కరించి పూల బొకే అందజేశారు.ఈ సందర్భం గా ఆయన త్వరలో కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించబోతున్న బి. సూర్యనారా యణ రెడ్డి ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడు తూ మీరు ఎక్కడున్నా ఆయురారోగ్యాలతో ప్రజలకు మంచి సేవలందించాలన్నారు.ఈ కార్యక్ర మంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోండి

### పులివెందుల బిజెపి అధ్యక్షులు



ప్రజాభూమి, పులివెందుల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని పులివెందుల బీజేపీ అధ్యక్షులు వై నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూగ్రామ వార్డు సచివాలయాల్లో కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ఈ ప్రక్రియ కొనసాగుతోంది అన్నారు. ఈ క్రమంలో రేషన్ కార్డుల దరఖాస్తుల పురోగతిని ఆన్‌లైన్‌లో చూసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది అన్నారు. కొత్తగా రేషన్ కార్డులు స్మార్ట్ కార్డు రూపంలో ఉచితంగా ఇస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు అన్నారు. ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా స్మార్ట్ కార్డులు అందజేస్తామని ప్రభుత్వం తెలపడం జరిగిందన్నా రు.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌరసరఫరాల శాఖ సేవలు అందుబాటులో ఉంటుందని తెలిపా రు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగిం చు కోవాలని ఆయన కోరారు.

## ఇస్లాం మతంలో పేదలకు దానధర్మాలు చేయడం అత్యంత పవిత్రమైన కార్యం

### జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మద్రాస నిర్వాహకులు క్వారీ అబ్దుల్ సుభాన్

ప్రజాభూమి ఒంటిమిట్ట:





వృద్ధులకు,పేదలకు, అభాగ్యులకు,ఆపదలో ఉన్నవారికి, దానధర్మాలు చేయడం వారిని ఆదుకోవడం ఇస్లాం మతంలో ఎంతో పవిత్రమైన కార్యక్రమంగా భావించబడుతుంది. అని ఒంటిమిట్ట సమీపంలోని మలకాటుపల్లి వద్ద ఉన్న జామియా నూరుల్లా ఇస్లామిక్ రాష్ట్ర మదరస నిర్వాహకులు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు క్వారీ అబ్దుల్ సుభాన్ అన్నారు శుక్రవారం నాడు మద్రాసాలో పేదలకు ప్రతినెల రెండవ శనివారం అందజేసే పెన్షన్ను ఈనెల శుక్రవారం నాడు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు పేదలకు దానం చేయడం వల్ల ఇది అల్లాహ్ దయను పొందేందుకు, పాపాలను క్షమిం చించేందుకు, సమాజంలో ఐక్యతను పెంపొందిం చేందుకు ముఖ్యమైన మార్గంగా పరిగణించబడుతుంది. అని అన్నారు పేదలకు దానధర్మాలు చేయడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ఇస్లాం మతం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి మసీదులో పనిచేసే ఇమామ్లకు, మోజోన్లకు, ప్రతినెల 1000,500, రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు మద్రాసాలో దానధర్మాలు చేసేందుకు ఆ భగవంతుని దయవల్ల దాతలు సహకరిస్తున్నారని అన్నారుహదీస్ ప్రకారం దానధర్మాల ప్రాముఖ్యత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక హదీస్‌లో పేర్కొన్నట్లు, ప్రతి ఉదయం ఇద్దరు దైవదూతలు అవతరించి, ఒకరు "ఓ అల్లాహ్! ఖర్చు పెట్టినవారికి మరింత ప్రసాదించు" అని, మరొకరు "ఓ అల్లాహ్! కట్టుబడి ఉంచుకునే వారికి వినాశం ప్రసాదించు" అని ప్రార్థిస్తారని తెలిపారు. ఇది దానధర్మాల ప్రాముఖ్యతను సూచిస్తుంది.సమాజంలో దానధర్మాల ప్రాముఖ్యత పేద ముస్లిం పిల్లలకు సాయపడడం పేదలకు దానధర్మాలు చేయడం ద్వారా అల్లాహ్ దయను పొందవచ్చు అని అన్నారు. ఇది వ్యక్తిగతంగా సమాజపరంగా శ్రేయస్సును తీసుకురావడంలో సహాయపడుతుంది తెలిపారు ఈ కార్యక్రమంలో వృద్ధులు, అనాధలు, మసీదులో పనిచేసే ఇమాములు, మౌజల్లు, పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట రెవెన్యూ లో చిత్ర విచిత్రాలు.... దొంగే దొంగ అన్నట్లు ఉంది

### - అధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు చేపట్టాలి
### - రాచగుడిపల్లి గ్రామస్తుల ఫిర్యాదు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండల రెవెన్యూ తాసిల్దార్ కార్యాలయంలో చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయి. ఇటీవల మండల పరిధిలోని రాజుగుడిపల్లి పంచాయతీ పరిధిలోని రాజుగాడు పల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ పరిధిలో ఉన్న సుమారు 15 సెంట్లు స్థలాన్ని ఇటీవల ఆ గ్రామానికి చెందిన కత్తి నరసింహ అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించి చుట్టూ స్తంభాలు నాటి కంచి వేయడం జరిగిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండల రెవెన్యూ అధికారిని ఏ వి రమణమ్మకు ఫిర్యాదు చేయడం జరిగింది. అంతేకాకుండా ఆ గ్రామానికి చెందిన ప్రస్తుత ఎంపీటీసీ ఇన్చార్జి మండల పరిషత్ అధ్యక్షురాలు లక్ష్మీదేవి భర్త నల్లగుండు సుబ్బారెడ్డి గ్రామస్తుల తో కలిసి ఎం ఆర్ ఓ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు పై ఆలస్యంగా స్పందించిన ఎమ్మార్వో విఆర్ఓ, ఆర్ ఐ, ల ద్వారా విచారణ జరిపించి కత్తి నరసింహ ఎలాంటి పత్రాలు లేకుండా ఆక్రమణ చేసిన విషయం వాస్తవమేనేని ధ్రువీకరించుకోవడం జరిగింది. ఈ మేరకు కత్తి నరసింహ పై మండల మెజిస్ట్రేట్ హోదాలో ఎమ్మార్వో రమణమ్మ ఒంటిమిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు/ 329,324( 4) బిఎన్ఎస్- 2023%ఢ%3 ఓ ఎఫ్ టిడిపి పి యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. కాగా విచిత్రంగా పోలీసులు కేసు నమోదు చేసిన పిదప దొంగే దొంగ అన్నట్లు, ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని ఆక్రమించిన ఆక్రమణ దారుడు కత్తి నరసింహ నలుగురు గ్రామస్తులతో కలిసి మండల రెవెన్యూ అధికారికి, తనపై ఫిర్యాదు చేసిన నల్లగొండ సుబ్బారెడ్డి 80 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు అన్నారు. కాగా శుక్రవారం ఈ ఆక్రమణల పర్వం మరో కొత్త మలుపు తిరిగింది. రాజుగుడి పల్లి గ్రామానికి చెందిన సుమారు 20 మంది పైబడి గ్రామస్తులు పాఠశాల స్థలాన్ని ఆక్రమించిన కత్తి నరసింహపై అతని అనుచరులైన మరో నలుగురు ఆక్రమించిన భూముల ఫోటోలు మరియు వివరాలతో కూడిన ఫిర్యాదును ఆదరణతో సహా మండల తహసిల్దార్ రమణమ్మకు సమర్పించారు. ఎమ్మార్వో కొందరు వైసీపీ నాయకుల మాటలు మేరకు ఆక్రమణదారులపై వెంటనే చర్యలు తీసుకోకపోవడంతో ఆక్రమణధారైనా కత్తి నరసింహ ఇతరులపై అనవసర నిందలు వేస్తూ గ్రామంలో కక్షలు కార్పన్యాలు పెరిగే విధంగా వ్యవహరిస్తూ శాంతియుత జీవనానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించడం విశేషం. మండల తాసిల్దార్ ఇకనైనా చట్టప్రకారం వ్యవహరించి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చర్యలు తీసుకోవాలని మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ

### - ప్రజల సహకారంతో డెంగ్యూ నివారణ
### - తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డా.లక్ష్మీప్రియా

ప్రజాభూమి, వేంపల్లె



డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డా.లక్ష్మీప్రియా వెల్లడించారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు డెంగ్యూ వ్యాధి నివారణకు ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ ని ఓడించండి, పరిశీలించండి, శుభ్రం చేయండి.. మూతలు పెట్టండి అనే అంశాలపై ఆరోగ్య సిబ్బంది నినాదాలు చేశారు. అనంతరం డా.లక్ష్మీప్రియా మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రాకుండా, దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలన్నారు. రానున్న వర్షకాల నైపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, డ్రైడే పాటించాలని కోరారు. నీటి కుంటల్లో గాంబుజీయా చేపలు వేయించుకోవాలని, ఆకస్మిక జ్వరం విపరీతమ్మైన కండరాలు, కీళ్లు, కళ్ల నొప్పులు, వాంతులు డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరిక్షలు చేయించు కోవాలన్నారు. పరిసరాల పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు ఫకృద్దీన్, వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## ఆలయ పనులు త్వరితగతిన పూర్తి చేయండి - జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

### - ట్రిపుల్ ఐటీ ఆయా సమస్యలపై అధికారులతో చర్చ
### - ఉపాధి హామీ కూలీలతో మాట్లాడిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి, వేంపల్లె



గండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ పునః నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశించారు. శుక్రవారం గండి క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, పనులను పరిశీలించారు. అలాగే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు కలెక్టర్ ని పాలక మండలి చైర్మన్, అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. శాలువ కప్పి సత్కరించారు. గండి క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి అధికారులతో చర్చించారు. అంతే కాకుండా ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటీని సందర్శించి ఆయా సమస్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో పనిముట్లు తమకు అందేవని, ప్రస్తుతం అందడం లేదని కలెక్టర్ దృష్టికి ఉపాధి హామీ కూలీలు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, తహసీల్దార్ హరినాథ్ రెడ్డి, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, ఏపిడి సోమశేఖర్ రెడ్డి, ఏపిఓ పార్వతి, దేవదాయ శాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్, గండి ఆలయ ఇఓ వెంకట సుబ్బయ్య, పిఆర్ డీఇ సుధాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఏఇ దివ్య, జడ్పీటీసీ సభ్యులు రవికుమార్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, తుంగభద్ర హైలెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి క్రిష్ణతేజ, సభ్యులు, ఆలయ మాజీ చైర్మన్ వెంకటస్వామి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం సైన్యం - సైన్యం కోసం తిరంగా యాత్రను విజయవంతం చేద్దాం

### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి ప్రతిచర్యగా ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి మన సైనిక శక్తిని తెలియచేసి ఇది మన సైనికుల వీరత్వానికి, మన దేశ సార్వభౌమాధికారానికి నిదర్శనమని చాటి చెప్పడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు నగరంలో తిరంగ యాత్ర %-% దేశ భక్తుల ర్యాలీ నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం ఆయన తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో పార్టీ నగర సమన్వయ కమిటీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజలందరికీ గర్వకాణమైన విజయమని, దేశ భద్రతను కాపాడేందుకు త్రివిధ దళాల సంకల్పాన్ని ఈ ఆపరేషన్ పునరుద్ఘాటించిందన్నారు. ఈ అఖండ విజయానికి దేశం మొత్తం సెల్యూట్ చేస్తున్నందున మనమంతా సాయుధ దళాలకు సమిష్టిగా కృతజ్ఞతాభినందనలు తెలియచేయాల్సిన అవసరం ఉందని, ఆపరేషన్ సిందూర్ అఖండ విజయం సాధించడం పట్ల మన దేశ సాయుధ దళాల శౌర్యం, ధైర్యం, త్యాగాలను గౌరవించడానికి తిరంగ యాత్ర నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ తిరంత యాత్ర శనివారం సాయంత్రం 4 గంటలకు పుష్కరాల రేవు నుంచి కోటగుమ్మం మెయిన్ రోడ్డు మీదుగా కోటిపల్లి బస్టాండ్ వరకూ కూటమి నాయకులు, ప్రజలతో కలిసి జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల జెండాలు లేకుండా సుమారు 5 వేల జాతీయ పతాకాలతో ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మన సైనికులకు, దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమర్ధన తెలియజేస్తూ.. తిరంగా యాత్ర నిర్వహించి భారత్ సైన్యంతో మేము ఉన్నామనే సంకేతం ఇచ్చేందుకే ఈ ర్యాలీ నిర్వహించడం జరగుతోందన్నారు. దేశం మొత్తం ఆపరేషన్ సింధూర్ వెంటే ఉంది అంటూ మన త్రివిధ దళాల సైన్యానికి మనో ధైర్యాన్ని, కొండంత ఉత్సాహాన్ని కల్పిస్తూ.. మన జాతీయ జెండాను చేత పట్టుకుని మనం, మన స్నేహితులు, అదేవిధంగా సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, మన కర్తవ్యాన్ని నిర్వహించే ఈ ర్యాలీకి బాధ్యత కలిగిన దేశ పౌరులంతా హాజరుకావాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అనంతరం నగరంలో నిర్వహించడబోయే మినీ మహానాడు, ఈ నెల 27, 28 తేదీల్లో కడపలో జరగబోయే మహానాడు రాజమహేంద్రవరం నుంచి ఎంత మంది వెళ్లాలి, ఎలా వెళ్లాలనే తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, దొండపాటి సత్యంబాబు, నల్లం శ్రీను, రాచపల్లి ప్రసాద్, మాటూరి రంగారావు, నిమ్మలపూడి గోవింద్, కంటిపూడి శ్రీను, కొల్లి బుజ్జి, ద్వారా పార్వతి సుందరి, కోసూరి చండీప్రియ, కప్పల వెలుగు కుమారి, శెట్టి జగదీష్, కురుమిల్లి విజయశేఖర్, మొకమాటి సత్యనారాయణ, చాపల చిన్నరాజు, జవ్వాది మురళి, సయ్యద్ అప్సరి, మదీనా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# శ్రీవారికి బంగారు కఠి, వరద హస్తాలు విరాళం




ప్రజా భూమి,తిరుమల

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి శుక్రవారం ఉదయం భారీ బంగారు కానుక విరాళంగా అందింది. కలకత్తాకు చెందిన సంజీవ్ గోయెంకా రూ.3.63కోట్లువిలువైన 5.267 కేజీల బంగారంతో వజ్రాలు, రత్నాలతో పొదిగిన కఠి, వరద హస్తాలను చేయించి స్వామివారికి సమర్పించారు.ఈ మేరకు తిరుమలలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి ఆభరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బొక్కసం ఇన్ ఛార్జి గురురాజ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు

# జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

ప్రజా భూమి, మార్కాపురం




మార్కాపురం లోని పట్టణ ఆరోగ్య కేంద్రం నందు సదస్సుమరియు పట్టణ వీధులలో ర్యాలీ డాక్టర్ పి శ్రవణతేజ ఆధ్వర్యలో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణచర్యలువివరించడం డెంగ్యూ నివారణ కు తీసుకోవలసిన జాగ్రతలు అనగా దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు తోడుక్కోవాలని తెలియజేశారు. సబ్ యూనిట్ ఆఫీసర్ ఆర్ నాగేందర్ రెడ్డి గమాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ము రికి నీటి గుంటలు లేకుండా , చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీటి కాల్వలో దోమలు పెరగకుండా ఉండాలంటే కిరోసిన్ ను నీటినిల్వలమీద చల్లడంగానీ, మలాతీయాన్ ఆయిల్ ను పిచికారి చేయడంద్వారా దోమలు వృద్ధి చెందకుండా నివారించవచ్చని, రాత్రి వేళల్లో దోమలు ఇండ్లలోకి రాకుండా ఉండాలంటే వేపాకు పొగనువేసుకోవాలనితెలియ జేసారు డెంగ్యూ జ్వరానికి సరియైన పద్ధతిలో తొందరగా చికిత్స తీసుకోవడం ద్వారా డెంగ్యూజ్వరాలనుతగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శ్రవణ తేజసబ్ యూనిట్ అధికారి సబ్ యూనిట్ అధికారి ఆర్ నాగేందర్ రెడ్డి ఆవులయ్య క్షయ వ్యాధి ట్రీట్మెంట్సూపర్వైజర్గోవిందరాజులు,పట్టణం లోని ఏఎన్ఎంలుమరియు ఆషా వర్కర్లు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో సొత్తు రికవరీ చేసిన పోలీసులు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు పర్యవేక్షణలో సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై లు మరియు పోలీస్ సిబ్బంది దొంగతనం కేసులో సొత్తు రికవరీచేసినారు.మార్కాపురం లోని అన్న క్యాంటీన్ వెనుక వృద్ధురాలిపై కారం చల్లి బంగారు ఆభరణాలు దొంగతనం జరిగిన కేసును రెండు రోజుల్లో చేదించారు సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనం చేసిన ముగ్గురు ముద్దాయిలు అరెస్టు అరెస్టు చేశామని డి.ఎస్.పి యు నాగరాజు చెప్పారు

# నూతన నీటి బోరుకి శంకుస్థాపన చేసిన నేతలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండల కేంద్రమైన తర్లుపాడు బీసీ ముతరాశి కాలనీలో పంచాయతీ నిధులతో నాయకులంతా కలిసి నూతన నీటి బోరుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ వైసీపీ నాయకులు మరియు మాజీ సర్పంచ్ సూరెడ్డి రామసుబ్బారెడ్డి,ఎంపీటీసీ వన్నె బోయిన అంకమ్మ, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కాలంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, జనసేన నాయకులు వెలుగు పుల్లారావు వైకాపా శ్రేణులు పల్లెపోగు ప్రభాకర్,వి గాలెయ్య, వి. ఆంజనేయులు,వార్డు మెంబర్ వన్నెబోయిన నాగమణి మరియు బీసీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ సత్య దేవా జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల్లో విద్యార్థులకు స్లిప్పాలు అందిస్తున్న ఇరువురు లెక్చరర్స్ ని రెడ్ హ్యాండెడ్ గా ఫ్లేయింగ్ స్వాడ్ పట్టుకున్న సంఘటన....

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం




అన్నవరం శ్రీ సత్య దేవా జూనియర్ కళాశాలలో జరిగిన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలలోశుక్రవారం ఇద్దరు అధ్యాపకులు మ్యాథ్స్, తెలుగు పరీక్షలలో విద్యార్థులకు స్లిప్పులు అందిస్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ వచ్చి వీరిని పట్టుకుని ఇరువురు లెక్చరర్స్ పైన క్రమశిక్షణా చర్యలు తీసుకోమని అన్నవరం దేవస్థానం ఈవో కి కాపీని పంపించారు . వీరు గతంలో కూడా కళాశాలలో సక్రమంగా లేనట్టు పలువురు దేవస్థాన అధికారులు చెప్పుకుంటున్నారు. వీరిపైన దేవస్థానం ఈవో ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి. అలాగే అన్నవరం జూనియర్ కాలేజి లో కొంత మంది అధ్యాపకులు కాలేజి పని గంటలలో విద్యార్థులకు పాఠాలు బోధించకుండ కాలేజీలో స్టాఫ్ రూమ్స్ లో భతకాని చెప్పు కుంటు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ కాలం గడుపుతూ వున్నారని తెలుస్తుంది. జూనియర్ కాలేజి లో కొన్ని సబ్జెక్టు లో 100 మంది కి,6 గురు విద్యార్థులు కు ఉత్తి ర్ణత కాలేదు అంటే, దేవస్థానం యాజమాన్యం దృష్టి సారంచవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు . విద్యార్థులకు స్లిపు ఇచ్చి వవారిని తప్పుడు మార్గము చూపే అధ్యాపకులను పూర్తిగా తొలగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేసారు. విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కు పిర్యాదులు చెయ్యని విద్యార్థుల తల్లదండ్రులు కోరుకున్నట్లు తెలుస్తుంది. అన్నవరం దేవస్థానం ఈవో కి ఇంటర్మీడియట్ బోర్డు పంపించారు.

# బోయకొండ గంగమ్మను దర్శించుకున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి, జిల్లా కలెక్టర్

ప్రజాభుమి ప్రతినిధి,చౌడేపల్లి:



చిత్తూరు జిల్లాను అన్ని విధాల ముందుకు తీసుకువెళ్లడం లో భాగంగా పుంగనూరు నియోజకవర్గం లో పర్యటించడం జరుగుతున్నదని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి పుంగనూరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా శుక్రవారం శ్రీ బోయకొండ గంగమ్మ ను జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి దర్శించు కున్నారు.ఈ సందర్భంగా పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ... చిత్తూరు జిల్లా వాసిగా ముఖ్యమంత్రి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు. ఇందులో భాగంగా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి కాటిపేరిలో రూ.2.74 కోట్లతో ఆచార్య ఎన్ జి రంగా విశ్వవిద్యాలయం తిరుపతికి అనుబంధంగా వ్యవసాయ అధునాతన భవనం కలిగిన పాలీటెక్నిక్ కళాశాల ప్రారభోత్సవం చేసుకున్నామన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలతో సమానంగా పుంగనూరు నియోజక వర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలను అభివృద్ధి చేయడంలో భాగంగా పారిశ్రామిక అభివృద్ధి సాధించేలా ప్రతి నియోజకవర్గానికి సెజ్ ను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములలో పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు చేయూతనందించేలా ఎంఎస్ఎంఈ టెక్ పార్క్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# అమ్మ ఒడి ఇంకెన్నాళ్ల మభ్యపెడతారు వైసీపీ నేత గౌస్ మొహిద్దిన్ విమర్శ

ప్రజభూమి మార్కాపురం



మార్కాపురం అమ్మఒడి డబ్బులు అప్పుడే ఇస్తాం ఇప్పుడు వేస్తామంటూ ప్రజలను మభ్య పెట్టడం మానుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వైసిపి మైనార్టీ సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచించారు. సూపర్ సిక్స్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ వాటిని అమలు చేయకుండా ఆర్థిక పరిస్థితి బాగోలేదని సాకులు చెప్పడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఇచ్చే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో చంద్రబాబుకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. తనకు తాను ప్రపంచ మేధావిగా చెప్పుకుని చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంచనా వేసి సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి ఉంటారు కదా అని ప్రశ్నించారు. ఇంత తెలిసిన మేధావి ఇప్పుడు ఆర్థిక పరిస్థితి బాగోలేదని సూపర్ సిక్స్ అమలు చేయకుండా తప్పించుకోవడం ప్రజలను మోసం దగా చేయడమేనని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మరి కొంతకాలం సమయం పాటించాలని మళ్లీ వచ్చేది జగన్ ప్రభుత్వం వస్తుందని గత పథకాలని అమలు చేసి చూపుతోందని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. మళ్లీ వచ్చేది జగన్ ప్రభుత్వమేనని కచ్చితంగా సంక్షేమ పథకాల దూకుడు కొనసాగిస్తుందని ఆయన పేర్కొన్నారు

# చంద్రగిరినియోజకవర్గ స్థాయి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం..!

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే..

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి లో నియోజకవర్గ స్థాయి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం గురువారం చంద్రగిరి లోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చంద్రగిరి పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రారంభ దశలో ఉన్న నూతన ఎంపీడీవో కార్యాలయం, గోవింద ధామం నిర్మాణం, అలాగే పెండింగ్‌లో ఉన్న తహసీల్దార్ కార్యాలయ నిర్మాణంపై వారు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా 6 మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారుల నుండి వివరాలు తీసుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, అవసరమైన వివరాలు అందించితే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయి అధికారులు,ఉద్యోగులు హాజరయ్యారు.

# వివిధ సమస్యల పై కలెక్టర్, ఎమ్మెల్యేకు అర్జీలు సమర్పించిన ప్రజలు..!

ప్రజాభూమి, చంద్రగిరి :



నియోజకవర్గ పరిధిలోనితొండవాడ స్వర్ణముఖి వంతెన వరుసగా నీటిలో మునిగిపోవడం వల్లప్రధానరహదారి మూసుకుపోతోంది. అలాగే, పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై చంద్రగిరి మరియు పాకాల మండలాల్లో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఐతేపల్లి వద్ద వంతెనలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు.గతంలో కురిసిన భారీ వర్షాలకు పలుచోట్ల వంతెనలుకూలిపోవడంతో స్వర్ణముఖి నదిపై తన పల్లి,చిగురువాడ, తిరుచానూరు కూలిన వంతెనలు మంజూరు చేయాలని, జాతీయ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న కారణంగా చంద్రగిరి పాకాల మధ్యలో, రంగంపేటలో, దామలచెరువులో మొత్తం మూడు 108 లుమంజూరు చేయాలని, నియోజకవర్గంలో ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు నివసిస్తున్నారు. వారికి సొంత ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు.చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేసినట్లు, అభివృద్ధి పనులలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

# ఆగి ఉన్న లారీ ను ఢీకొని యువకుడి మృతి

## -లారీ తో సహా డ్రైవర్ పరారీ.

ప్రజాభూమి, చంద్రగిరి:




చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలోని సర్వీస్ రోడ్డులో నిలబడి ఉన్న లారీని ఢీకొని ద్విచక్ర వాహనందారుడు మృతి.మృతుడు తమిళనాడు కాట్పాడికి చెందిన ప్రసన్న (23)గా గుర్తింపు..మృతుడుకాట్పాడి నుంచి తిరుపతికి ద్విచక్ర వాహనంలో వస్తున్నగా ఈ ప్రమాదం సంభవించింది.తరచూ ప్రమాదాలకు నిలయంగా మారుతున్న హైవేరోడ్డులోని డాబాల వద్ద ఆగి ఉన్న వాహనాలను ఢీకొని మృత్యువాత పడుతున్నారు ఎందరో. చంద్రగిరి కి హైవే సమీపంలో ఉన్న డాబాల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో పలు విమర్శలకు తావిస్తోంది. పగలు ,రాత్రి సమయాలలో వాహనాలు హైవే రోడ్డు లో పార్కింగ్ చేయడం వల్ల తరచూ ప్రమాదాలు. హైవే అధికారులు పట్టించుకున్న పరిస్థితి లేదు. ముఖ్యంగా హైవేలో ఉన్న రాహుల్ డాబా, విష్ణు ప్రియా డాబా, పెండిస్ డాబాల వద్ద నిత్యం ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతున్న పరిస్థితి.మృత్యువాత పడ్డ వారిని తెలుసుకోవడానికి సీసీ కెమెరా ఫుటేజ్ అడిగిన స్పందించని వైనం. కొన్ని డాబాలు యాజమానులు నిర్లక్ష్యంగా సమాధానం ఇప్పటికైనా అధికారులు,పోలీసులు స్పందించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

# ప్రతినెలా మూడోవ శనివారం స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం

## మే నెల కాన్సెప్ట్ బీట్ హిట్ నేపథ్యంలో "నీరు - మీరు" కార్యక్రమం జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులు సూచనలు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



వేసవి దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రతి రహదారి మార్గంలో, పల్లెల్లో , ప్రధాన కూడళ్లలో త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జేసి ఛాంబర్ లో స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహణపై జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి తో సమన్వయ శాఖల అధికారులతో, జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, వేసవి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని, ఇందు కోసం ప్రజలకి ఎక్కడికక్కడ చల్లని త్రాగునీటి సరఫరా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. శనివారం ముఖ్య కూడళ్లలో, సచివాలయం పరిధిలో ఆయా ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా షేడ్స్, త్రాగునీరు, మెడికల్ శిబిరాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పశుపక్ష్యాదుల కోసం నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలన్నారు. డ్వామా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 202 పశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే నేపథ్యంలో వృద్ధులు, చిన్నారుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, అందులో భాగంగా ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఆదేశించారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం వల్ల ఉరుములు మెరుపులు తో కూడిన వర్షాలు కురుస్తున్నాయని జేసి చిన్న రాముడు పేర్కొన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో, చెట్లు వద్ద అటువంటి సమయంలో ఉండకూడదని తెలిపారు. రెండు మూడు చోట్ల పిడుగులు పడిన సందర్భంలో మరణాలు సంభవించడం దురదృష్టకరమన్నారు. పిడుగులు పడిన సమయంలో చెట్ల వద్ద , కరెంట్ స్తంభాలు వద్ద ఉండడం అత్యంత ప్రమాదకర మన్నారు. మే నెలలో జరుపుకుంటున్న స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నీరు మీరు ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుని వెళ్లడం లో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. మండల, గ్రామ ప్రధాన పంచాయతీ లలో ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677